

జీవించేందుకే మనిషి తినాలి
సమాజ సంక్షేమానికి జీవించాలి
- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

# జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com

**పాఠకులకు విజ్ఞప్తి**

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :
janaswaramnews@gmail.com
మొబైల్ నెంబర్ : 7013030690

సంపుటి : 4 | సంచిక : 90 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 11-10-2024 | పేజీలు : 6

# రతన్ టాటా భౌతికకాయానికి చంద్రబాబు నివాళి



ముంబయి, అక్టోబర్ 10 (జనస్వరం) : దిగ్గజ పారిశ్రామిక వేత్త, పద్మవిభూషణ్ గ్రహీత, టాటా సన్స్ సంస్థ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా భౌతికకాయానికి ఏపీముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ నివాళులర్పించారు. ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లోని పార్థివదేహం ఎదుట పుష్పగుచ్ఛం ఉంచి అంజలి ఘటించారు. టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్‌తోపాటు, గ్రూప్ ఉన్నతాధికారులు, టాటా కుటుంబ సభ్యులతో చంద్రబాబు మాట్లాడారు. వారికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రతన్ టాటా లాంటి మహోన్నతమైన వ్యక్తి ఈ లోకాన్ని వీడిపోవడం తీరని లోటన్నారు. ప్రజల సందర్శనార్థం రతన్ టాటా పార్థివ దేహాన్ని ముంబయిలోని ఎన్‌సీపీఏ గ్రౌండ్‌లో ఉంచారు. మరికాసేపట్లో రతన్ టాటా అంతిమయాత్ర ప్రారంభం కానుంది. ముంబయిలోని వర్లి శ్మశానవాటికలో అంత్య క్రియలు నిర్వహించనున్నారు. అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని మహారాష్ట్ర ప్రభు త్వం నిర్ణయించింది.

**రతన్ టాటా మృతికి ఏపీ క్యాబినెట్ సంతాపం..**
**అజెండాపై చర్చ వాయిదా**

ఏపీ సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ భేటీ ముగిసింది. అజెండా అంశాలపై చర్చను క్యాబినెట్ వాయిదా వేసింది. రతన్ టాటా మృతికి సంతాపం ప్రకటించింది. భేటీకి ముందు ఆయన చిత్రపటం వద్ద సీఎం చంద్రబాబు, మంత్రులు నివాళి అర్పించారు.








# మైసూరవారిపల్లికి ఇచ్చిన మాట నిలబెట్టుకున్న డిప్యూటీ సీఎం

- రూ.60 లక్షలు సొంత నిధులు వెచ్చించి పాఠశాలకు ఎకరం ఆట స్థలం కొనుగోలు
- స్థలాన్ని మైసూరవారిపల్లి పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించి ఇచ్చిన పవన్ కళ్యాణ్

**అమరావతి, అక్టోబర్ 10 (జనస్వరం) :** 'బలమైన శరీరం ఉంటేనే.. బలమైన మనస్సు ఉంటుంది. బలమైన దేహదారుఢ్యం ఉంటేనే మానసికంగా మెరికల్లాంటి భావి తరాలు తయారవుతాయి. అలాంటి వారే దేశ సంపద అవుతారు. అయితే మెరికల్లాంటి భావితరాలను తయారు చేయడానికి అవసరం అయిన ఆట స్థలాలు పాఠశాలల్లో అందుబాటులో లేవు. మైసూరవారిపల్లి గ్రామ సభకు వెళ్లిన సందర్భంలో అక్కడ పాఠశాలకు ఆట స్థలం లేదన్న విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు నా దృష్టికి తీసుకువచ్చారు. దసరాలోపు ఆట స్థలం ఏర్పాటు చేస్తామని మాటిచ్చాను. ఇచ్చిన మాట మేరకు నా సొంత ట్రస్ట్ నుంచి రూ. 60 లక్షలు ఖర్చు చేసి మైసూరవారిపల్లి ప్రభుత్వ పాఠశాలకు ఆట స్థలం కొనుగోలు చేసి ఇచ్చినట్టు' రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియచేశారు. మైసూరవారిపల్లిలో మొదలుపెట్టిన ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా తీసుకువెళ్తామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆట స్థలాలు లేని పాఠశాలల గుర్తింపు ప్రక్రియ ప్రారంభించి ప్రతి పాఠశాలలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసే ప్రక్రియను సీఎం చంద్రబాబు నాయకత్వంలో ముందుకు తీసుకువెళ్తామన్నారు. బుధవారం రాత్రి మంగళగిరిలోని ఉపముఖ్యమంత్రి వారి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రైల్వే కోడూరు నియోజకవర్గం, మైసూరవారిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు తన సొంత ఖర్చులతో ఏర్పాటు చేసిన భూమిని అన్నమయ్య జిల్లా కలెక్టర్, రాజంపేట సబ్ కలెక్టర్ సమక్షంలో గ్రామ పంచాయతీకి అందజేశారు. పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్ నుంచి రూ.60 లక్షలు వెచ్చించి పాఠశాలకు సమీపంలో ఎకరం స్థలాన్ని కొనుగోలు చేశారు. ఈ స్థలాన్ని మైసూరవారిపల్లి గ్రామ పంచాయతీ పేరిట రిజిస్ట్రేషన్ చేయించారు.



ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించిన సందర్భంగా మైసూరవారిపల్లి గ్రామ సభలో స్వయంగా పాల్గొన్నారు. ఈ సభలో ప్రభుత్వ పాఠశాలకు ఆట స్థలం లేదు అని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నా దృష్టికి తీసుకువచ్చారు. ఆట స్థలానికి భూమి కేటాయించాలని వినతిపత్రం ఇచ్చారు. పంచాయతీ పరిధిలో ఎంతో కొంత ప్రభుత్వ భూమి ఉంటుంది కదా కేటాయించవచ్చు అనుకుంటే మైసూరవారిపల్లికి సెంటు ప్రభుత్వ భూమి కూడా లేదని తెలిసింది. ప్రతి ఒక్కరు మన పిల్లలు దృఢంగా తయారు కావాలి. చదువుకోవాలి. మానసికంగా ఎదగాలని కోరుకుంటాము. పాఠశాలల్లో పరిస్థితులు చూస్తే అగ్గిపెట్టెల్లాంటి గదుల్లో పెట్టేస్తాం. ఆడుకోవడానికి ఆట స్థలాలు కూడా లేక పిల్లలు ఇబ్బందులు పడుతూ ఉంటారు. నేను రాజకీయాల్లోకి రాక ముందే ప్రజలకు ఏదైనా చేద్దామన్న ఉద్దేశంతో ఎన్జీవోగా 'పవన్ కళ్యాణ్ లెర్నింగ్ సెంటర్ ఫర్ హ్యూమన్ ఎక్సలెన్స్' పేరిట ఓ ట్రస్టు మొదలుపెట్టాను. అవసరం ఉన్న చోట చదువుకునే విద్యార్థులకు సాయం చేయడం, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు కల్పించడం దాని ఉద్దేశం. ఎంతో మంది చదువులకు సాయం చేసినా బయటకి చెప్పుకోవడం అలవాటు లేదు. అయితే మైసూరవారిపల్లి పాఠశాల కోసం స్థలం అడిగితే ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ప్రాథమిక వైద్యశాల కోసం మాత్రం కారుమంచి నారాయణ స్థలం ఇస్తానన్నారు. ఆట స్థలం కోసం రూ. 20 లక్షలు సొంత ట్రస్ట్ నుంచి ఇచ్చేందుకు ముందుకు వచ్చాను. మిగిలిన మొత్తం దాతల సహకారం తీసుకోమని చెప్పాను. దసరా లోపు ఆట స్థలం ఏర్పాటు చేస్తామని గ్రామ సభలో మాటిచ్చాము. రెండు రోజుల క్రితం కార్యాలయం అధికారులు ఆట స్థలం వ్యవహారంలో ముందుకు వెళ్లలేకపోతున్న విషయాన్ని తెలియపరిచారు. చివరికి రూ. 60 లక్షలు సొంత ట్రస్టు నుంచే ఇచ్చేయాలని నిర్ణయించాము. ఆట స్థలం కోసం శ్రీమతి పగడాల పద్మావతి భూమిని గుర్తించాం. ఆమె కూడా పిల్లల కోసం విక్రయించేందుకు ముందుకు రావడంతో కొనుగోలు చేసి పిల్లల కోసం ఆట స్థలం సమకూర్చాం" అన్నారు.

**స్థల విక్రేతలకు సత్కారం.. విద్యార్థులకు క్రీడా పరికరాలు**

మైసూరవారిపల్లి ప్రభుత్వ పాఠశాల ఆట స్థలం కోసం భూమి విక్రయించిన పగడాల పద్మావతిని శ్రీ పవన్ కళ్యాణ్ ఈ సందర్భంగా సత్కరించారు. పాఠశాల విద్యార్థులకు క్రికెట్ కిట్లు, వాలీ బాల్, ఫుట్ బాల్, చెస్ బోర్డు తదితర క్రీడా పరికరాలు రెండు సెట్లు బహూకరించారు. విద్యార్థులు, స్థల విక్రేతలతోపాటు ఆట స్థలం ఏర్పాటుకు సహకరించిన పార్టీ నాయకులు, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు పిడుగు హరిప్రసాద్, రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్, అన్నమయ్య జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, రాజంపేట సబ్ కలెక్టర్ నిదియా దేవి, మైసూరవారిపల్లి సర్పంచ్ కారుమంచి సంయుక్త, స్థల విక్రేతలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## జీవితం - వి "చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 11 అక్టోబర్ 2024,
తిథి : శుద్ధ అష్టమి (మ.12:10వ.కు)
నక్షత్రం : పూ/షాడ (11తా తె.05:43 వ.కు), ఉ/షాడ (12తా తె.05:28వ.కు), బ్రహ్మ ముహూర్తం : తె.04:17ల తె.05:05,
రాహుకాలం : ఉ.10:16ల నుండి ఉ.11:44,
యమగండం : మ.02:39ల నుండి సా.04:07,
వర్జ్యకాలం : మ.01:43ల మ.03:29

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 11 అక్టోబర్ 2024
ఫజర్ : తెల్లవారుజామున గం. 04:57
సూర్యోదయం : ఉదయం గం. 06:08
జొహర్ : మధ్యాహ్నం గం. 12:03
అసర్ : సాయంత్రం గం. 03:25
మఘ్రిబ్ : సాయంత్రం గం. 05:57
ఇష : రాత్రి గం. 07:09




జన స్వరం

**విలేకరులు కావలెను**

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు
రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..
అసక్తి ఉన్న వారు సంప్రదించండి..
సాయి కల్యాణ్
ఫోన్ నెం : 7013030690
మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

# నేడు అంతర్జాతీయ బాలికా దినోత్సవం..

**- ఎందుకు జరుపుకోవాలి..**

**- భారత్ ఇంకా వెనకే వుందా?**

ఆడపిల్లల భద్రత విషయంలో మనం ఎంత ముందున్నాం? అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని నిజంగా జరుపుకోవడానికి కారణాలేంటి అనే దానిపై క్లారిటీ రావాలంటే ఈ స్టోరీ చదవాల్సిందే. ఒక సమాజంగా మనం లింగ ఆధారిత వివక్షను అంతం చేసే దిశగా అడుగులు వేయాలన్నదే ఈ రోజు ప్రధాన లక్ష్యం. అక్టోబర్ 11వ తేదీని అంతర్జాతీయ బాలికా దినోత్సవంగా జరుపుకుంటారు. 2019-2021 సంవత్సరానికి సంబంధించిన NFHS-5 డేటా ప్రకారం ప్రతి 1,000 మంది పురుషులకు, భారతదేశంలో 1,020 మంది స్త్రీలు లింగ నిష్పత్తిలో గణనీయమైన మెరుగుదలని కనబరిచినప్పటికీ, తక్షణ పరిష్కార చర్యలు అవసరమయ్యే ఆందోళన కలిగించే అనేక అంశాలు ఉన్నాయి. మహిళల భద్రత, ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి అంశాలలో భారతదేశం ఇప్పటికీ వెనక్కి తగ్గే వుంది. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సిఆర్‌బి) డేటా ప్రకారం, 2020లో లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ (పోక్సో) చట్టం కింద నమోదైన నేరాల్లో 99 శాతానికి పైగా బాలికలకు వ్యతిరేకంగా జరిగినవే. బాలికలే లైంగిక వేధింపుల ప్రాథమిక బాధితులుగా కొనసాగుతున్నారు. సమాజంలో అత్యంత దుర్బలమైన వర్గాలలో ఆడపిల్ల ఒకటి. ఇంకా లైంగిక హింస నేరాల నుండి వారిని రక్షించాల్సిన అవసరం చాలా ఉంది. బహిరంగ ప్రదేశాల్లో మహిళలపై లైంగిక హింస మరింత సమానమైన అభివృద్ధికి భారీ అవరోధంగా మారుతుంది. ఎందుకంటే ఇది విద్య, ఆరోగ్య సంరక్షణ, పౌర సౌకర్యాల వంటి చైతన్యం, సేవలకు ప్రాప్యతను పరిమితం చేస్తుంది. మరో ఆందోళనకరమైన అంశం భారతదేశంలో ఆడపిల్ల పెళ్లి. ఒక అమ్మాయికి వివాహం చేసుకోవడానికి చట్టబద్ధమైన వయస్సు 18 సంవత్సరాలు అయినప్పటికీ, ప్రపంచంలోనే అత్యధిక సంఖ్యలో బాల వధువులకు భారతదేశం నిలయంగా ఉంది. UNICEF 2021 నివేదిక ప్రకారం, భారతదేశంలో ప్రతి సంవత్సరం 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 1.5 మిలియన్ల మంది బాలికలు వివాహం చేసుకుంటున్నారు. పాఠశాలలో అధిక సంఖ్యలో బాలికల నమోదును చూడటం చాలా ప్రోత్సాహకరంగా ఉన్నప్పటికీ, వారి విద్యను కొనసాగించే బాలికల శాతం ఇప్పటికీ తక్కువగా ఉంది NFHS-5 అదే నివేదిక ప్రకారం, 50.2 శాతం మంది పురుషులతో పోలిస్తే కేవలం 41 శాతం స్త్రీలు (15-49 సంవత్సరాలు) 10 లేదా అంతకంటే ఎక్కువ సంవత్సరాలు పాఠశాల విద్యను కలిగి ఉన్నారు. అమ్మాయిలు మరియు అబ్బాయిలు ఇద్దరికీ విద్యను అందించడం చాలా ముఖ్యం. బాల్య వివాహాల వంటి ఆచారాలను అరికట్టడమే కాకుండా సమాజాభివృద్ధికి మార్గం సుగమం చేయడమే బాలికల దినోత్సవ ముఖ్య ఉద్దేశం. చట్టవిరుద్ధమైన బాల్య వివాహాలకు ప్రాథమిక కారణం విద్య లేకపోవడం, పేద జీవన పరిస్థితులు, ఇప్పటికీ ఆడపిల్లను కుటుంబానికి భారంగా భావించే లింగ సామాజిక నిబంధనలు. బాలికల వివాహానికి చట్టబద్ధమైన వయస్సును 18 నుండి 21 సంవత్సరాలకు పెంచే బిల్లును భారతదేశ ప్రధానమంత్రి ప్రతిపాదించారు, అయితే, లింగ సమానత్వాన్ని సాధించడానికి పిల్లల విద్య, వారికి ఆరోగ్య సంరక్షణ సేవలను మెరుగుపరచడం కోసం చర్యలు తీసుకోవడం చాలా ముఖ్యం. బాలికా శిశు దినోత్సవాన్ని నిజంగా జరుపుకోవడానికి, ఒక సమాజంగా మనం లింగ ఆధారిత వివక్షను అంతం చేసే దిశగా అడుగు వేయాలి. లింగం ఆధారంగా వివక్ష తరచుగా ఇంట్లోనే మొదలవుతుంది. బాలికలను వారి ఇళ్లలో సమానంగా చూసినట్లయితే, కుటుంబం వారి విద్య, వృత్తికి మద్దతుగా ఉంటే, అది వారి అభివృద్ధికి కారణం అవుతుంది. ఆడపిల్ల, మగపిల్లల మధ్య వివక్ష చూపడం సమాజంలో ఇప్పటికీ ప్రబలంగా ఉన్న ఆచారం. ఆడ బిడ్డ పుట్టినప్పటి నుండి లింగ ఆధారిత వివక్షను ఎదుర్కొంటుంది. ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (AIIMS), ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్, ప్రైమ్ మినిస్టర్స్ ఎకనామిక్ అడ్వైజరీ కౌన్సిల్ మరియు హార్వర్డ్ యూనివర్శిటీల సహకార అధ్యయనం ద్వారా లింగ-ఆధారిత వివక్ష భారతదేశంలోని మహిళల ఆరోగ్యంపై హానికరమైన ప్రభావాన్ని చూపుతుంది. భారతదేశంలో 67 శాతం మంది పురుషులతో పోలిస్తే 37 శాతం మంది మహిళలు మాత్రమే ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలను పొందుతున్నారని తాజాగా ఓ అధ్యయనంలో తేలింది. భారతదేశంలో ప్రసూతి మరణాల రేటు కూడా ఎక్కువగా ఉంది. భారతదేశంలోని ఆరోగ్య సంరక్షణ రంగానికి ప్రభుత్వ అధికారుల ద్వారా మరిన్ని పెట్టుబడులు అవసరం. ఆరోగ్య సంరక్షణలో మెరుగుదల అదనపు స్త్రీ మరణాల రేటును తగ్గించడంలో సహాయపడటమే కాకుండా మహిళలకు అందుబాటులో ఉండే వాతావరణాన్ని కూడా సృష్టించాలి. ఆడపిల్లలకు సరైన విద్య, వైద్యం అందేలా పాలసీలను ప్రవేశపెట్టడం, శ్రామికశక్తిలో మహిళా



## ఎడిటోరియల్

భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం, విధాన రూపకల్పన, నాయకత్వ పాత్రలలో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచడం, బహిరంగ ప్రదేశాల్లో మహిళా భద్రతా చర్యలు, మహిళలపై లైంగిక హింసకు కఠిన శిక్షలు తీసుకోవాలి. భారతదేశంలో లింగ అసమానత కూడా అసమాన అవకాశాలకు దారితీస్తుంది. కొన్నిసార్లు, బాలికల కుటుంబాలు లేదా వారి మగ సహచరులు వారు చదువుకున్నప్పటికీ అధికారిక ఉద్యోగాన్ని స్వీకరించడానికి అనుమతించరు. ముఖ్యంగా పార్లమెంటు, రాష్ట్ర అసెంబ్లీల వంటి చోట్ల విధాన రూపకల్పన రంగాలలో కూడా మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. భారతదేశంలోని కొంతమంది మహిళలు భారతదేశంలో అధిక నాయకత్వ స్థానాలను పొందినప్పటికీ, ప్రపంచ బ్యాంకు ప్రకారం ప్రపంచంలోనే అతి తక్కువ మహిళా కార్మిక భాగస్వామ్య రేట్లలో భారతదేశం ఒకటని పేర్కొంది. గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్ 2022లో 146 దేశాలలో భారతదేశం 135వ స్థానంలో ఉంది. బాలికా శిశు దినోత్సవాన్ని నిజంగా జరుపుకోవడానికి, ఒక సమాజంగా మనం లింగ ఆధారిత వివక్షను అంతం చేసే దిశగా అడుగు వేయాలి. లింగం ఆధారంగా వివక్ష తరచుగా ఇంట్లోనే మొదలవుతుంది. బాలికలను వారి ఇళ్లలో సమానంగా చూస్తే సరిపోతుంది. ఇంట్లో మగ, ఆడ ఇద్దరినీ సమానంగా చూడాలి. ఇంట్లో- పాఠశాలలో లింగ సమానత్వం గురించి వారికి అవగాహన కల్పించాలి. లింగ-ప్రతిస్పందించే పాఠ్యాంశాలను ప్రవేశపెట్టడం కూడా అత్యవసరం. ఇది లింగాన్ని కలుపుకొని సమాజాన్ని రూపొందించడంలో సహాయపడుతుందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**

## హర్యానా ఎన్నికల ఫలితాలే నిదర్శనం..

**- ఏ రాష్ట్రం అయిన ప్రజలు బీజేపీకి పట్టం పడుతున్నారు**

**- ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో సంబరాలు**



**విజయవాడ, అక్టోబర్ 10 (జనస్వరం) :** హర్యానా రాష్ట్రంలో బీజేపీ విజయ ఢంకా మోగించిన సందర్భంగా విజయోత్సవ వేడుకలను బీజేపీ ఆంధ్రప్రదేశ్-రాష్ట్ర కార్యాలయంలో, ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో ప్రముఖ బీజేపీ నాయకులు, నందిగామ టౌన్ సభ్యత్వ నమోదు ఇంచార్జ్ డాక్టర్ తరుణ్ కాకాని, బీజేపీ జాతీయ ఈసి సభ్యులు సోము వీర్రాజును కలిసి, ఏపీ వారధి రాష్ట్ర ఇంచార్జి దిలీప్ కిలారు, బీజేపీ బీసి మోర్చా అధ్యక్షుడు షేక్ బాజీ, బీజేపీ ఏపీ మెంబర్‌షిప్ కన్వీనర్ సీతారామాంజనేయచౌదరి (తపనా చౌదరి), బీజేపీ ఏపీ రాష్ట్ర ప్రోటోకాల్ హెడ్ పీయూష్ దేశాయ్, ఛైర్మన్ -20 పాయింట్ల కార్యక్రమం, బీజేపీ ఏపీ చీఫ్ ప్రతినిధి దినకర్ లంకా, బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ అడ్డూరి, ఇతర బీజేపీ ఏపీ రాష్ట్ర, ఎన్టీఆర్ జిల్లా నాయకులు ఘనంగా స్వీట్స్ పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఎగ్జిట్ పోల్స్ అన్నీ కూడా తప్పని రుజువు అయ్యాయని, హర్యానాలో వరుసగా మూడో సారి ప్రభుత్వం ఏర్పాటు చేయటం బీజేపీ పనితీరుకి నిదర్శనమని, దేశంలో మోడీ నాయకత్వంపై నమ్మకానికి ఇది నిదర్శనమన్నారు.

## నేషనల్ వాటర్స్పోర్ట్స్ రోయింగ్ కాంపిటీషన్ నిర్వహిస్తాం



**విజయవాడ, అక్టోబర్ 10 (జనస్వరం) :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (సాప్) ఆధ్వర్యంలో రాష్ట్రంలో ఉన్న గుర్తింపు పొందిన అసోసియేషన్స్‌తో స్పోర్ట్స్ మినిస్టర్ రామ్ ప్రసాద్ రెడ్డి, ఛైర్మన్ రవి నాయుడు, ఎండీ గిరీషా ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా కలక్టర్ ఆఫీస్ లో పింగళి వెంకయ్య హాలులో జరిగింది. పలువురు స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రతినిధులు హాజరయ్యి నూతన స్పోర్ట్స్ పాలసీలో కావాల్సిన అంశాలను మాట్లాడారు. ఈ సందర్భంగా ఖేలో ఇండియా దక్షిణ భారత సభ్యులు (రోయింగ్), ప్రెసిడెంట్ -స్కల్లింగ్ అండ్ రోయింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, ఛైర్మన్- అమరావతి బోటింగ్ క్లబ్- డా.తరుణ్ కాకాని పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి 976 చ.కిమీ తీర ప్రాంతం ఉందని, వాటర్స్పోర్ట్స్‌కి అనుకూలమని తెలిపారు. రాష్ట్రంలో వాటర్స్పోర్ట్స్ అకాడమీ పెట్టాలని చెప్పారు. తమ అసోసియేషన్ తరపున సొంత ఖర్చుతో ఖరీదైన రోయింగ్ స్పోర్ట్‌కి ఆంధ్రప్రదేశ్ నుండి నేషనల్‌కి పంపామని తెలిపారు. వాటర్స్పోర్ట్ కి కోచెస్ ను సాప్ అపాయింట్ చెయ్యాల్సిందిగా కోరారు. బడ్జెట్ అలొకేట్ చేస్తే విజయవాడలో నేషనల్ వాటర్స్పోర్ట్స్ రోయింగ్ కాంపిటీషన్ పెడతామని తెలియజేసారు. ఒలింపిక్ స్పోర్ట్స్‌కి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఏషియన్ గేమ్స్‌లో గోల్డ్ మెడలిస్ట్ (పారా) రోయింగ్ కె నారాయణ ఆంధ్రలో కర్నూల్ వాస్తవ్యుడు అని తెలిపారు. అనంతరం వినతి పత్రాన్ని మినిస్టర్‌కి ఎండీకి అందజేశారు. నారాయణకు రావాల్సిన ప్రోత్సాహకాలను విడుదల చేయాలని ఆయన్ని మంత్రికి ఎండీకి పరిచయం చేసారు.

## మానవత్వానికి మనిషి రూపం రతన్ టాటా

**పూలమాలలు వేసి నివాళులర్పించిన జనసేన నేతలు**



**గుంటూరు, అక్టోబర్ 10 (జనస్వరం) :** పారిశ్రామిక దిగ్గజం, పద్మవిభూషణ్, తన మేధో శక్తితో భారతదేశ రూపురేఖలు మార్చిన టాటా గ్రూప్ ఛైర్మన్ రతన్ టాటా మరణం దేశానికి తీరని లోటని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. దేశం ముందు ఆ తరువాతే ఏదైనా అంటూ నిస్వార్ధ దేశభక్తికి నిలువెత్తు నిదర్శనంగా టాటా నిలిచారంటూ కొనియాడారు. గురువారం రతన్ టాటా చిత్రపటానికి శ్రీనివాసరావుతోటలో పూలమాలలు వేసి ఘననివాళులర్పించ్చారు. తన సంపా దనలో అధిక భాగం దేశానికి, పేదలకు ఖర్చు చేసిన మానవతామూర్తి రతన్ టాటా అన్నారు. గుం డుసూది నుంచి విమానం వరకు ఉప్పు నుంచి ఉక్కు వరకు తన వ్యాపార సామ్రాజ్యాన్ని విస్తరించి జాతీయ, అంతర్జాతీయ పారిశ్రామిక యవనికపై తనదైన ముద్ర వేసుకున్నారన్నారు. రతన్ టాటా మరణంతో భరతమాత తన ముద్దుబిడ్డని కోల్పోయిందని ఆళ్ళ హరి అన్నారు. నివాళులర్పించిన వారిలో రెల్లి సంఘం నేత సోమి ఉదయ్ కుమార్, కోలా అంజి, ఫణి, నందూరి స్వామి, చింతకా యల సాయి, అలా కాసులు తదితరులున్నారు.

## నాన్న

## సీరియల్

సుమారు సమయం 9:30 అవుతుంది. మరి బయలుదేరుదామా! అని సారంగపాణి శంకర్‌ని అడుగుతాడు. సరే వెళ్దాం అని వెనక్కి తిరిగి జగదాంబక్కతో థాంక్స్ అక్క నీ మేలు ఈ జన్మకి మర్చిపోను అని అంటాడు. అయ్యో పర్వాలేదులే బాబు ఈ చిన్న సాయంకే అంత పెద్ద మాటలు ఎందుకు అని అంటుంది జగదాంబక్క. ఇక మహేష్ తో మీ దళం వాళ్ళందరినీ అడిగానని చెప్పన్నా. మీ సాయం కూడా ఎప్పటికీ మర్చిపోను అంటూ మహేష్ కాళ్లు పైన పడబోతా ఉంటే అయ్యో! ఏంటన్న ఇది ఇలా చేయకు అంటూ కౌగిలించుకుంటాడు. ఇక వాళ్ళిద్దరికీ వెళ్లి వస్తానని చెప్పి బయలుదేరుతారు శంకర్ సారంగపాణి. అలా నడుచుకుంటూ జోరుగా అడుగులు వేస్తూ వెళ్తారు. ఎవరైనా చూస్తారేమోనని. శంకర్ సారంగపాణిని మీరు ఎందుకు సన్యాసిలా ఉన్నారు అని అడుగుతాడు.

అతను ఒక చిన్న నవ్వు నవ్వి జీవితంలో ఇంకేముందని. జీవితంలో చూడాల్సింది అన్నీ చూసేసాను,చేయాల్సింది చేసేసాను నా పని పూర్తయింది అని నాకు అనిపిస్తుంది. అందుకే ఇలా సాధువుగా మారి దేశాలు పట్టుకుని తిరుగుతున్నాను. ఈరోజు ఇక్కడ, రేపు ఎక్కడో, ఎల్లుండి మరెక్కడో అని అంటారు సారంగపాణి. నాకేం అర్థం కాలేదు అని అర్థం కాని వాడిలా శంకర్ అడుగుతాడు. ఇందులో అర్థం కాకపోవడానికేముంది అంటూ తేలిగ్గా చెప్పి విరక్తిగా నవ్వుతాడు సారంగపాణి. నేను పుట్టుకతోనే అనాథని. ఎవరికి పుట్టానో తెలియదు, ఎక్కడున్నానో తెలియదు. ఎవరో కళ్ళు లేని ముసలామె రోడ్డు పక్కన నా ఏడుపు శబ్దం విని నన్ను తీసుకెళ్లి కొన్నాళ్ళు పెంచిందంట. ఆ తర్వాత ఆమె చనిపోయింది. నాకు అప్పుడు సుమారు 4 ఏళ్ళు ఉంటాయి. నేను అనాథని అనే విషయం ఆమె చనిపోయే వరకు తెలియదు. పక్కన వాళ్ళంతా మాట్లాడుకుంటుంటే విన్నాను. కానీ నాకు పెద్దగా ఏం అర్థం కాలేదు. అయినా ఈ లోకం ఎలాంటిది అంటే డబ్బు ఉంటేనే మతిస్తుంది లేకపోతే పిచ్చికుక్కల్ని చూసినట్టు చూస్తుంది.ఆ ముసలామె చనిపోయినప్పుడు అసలు చూడటానికి కూడా ఆ వీధిలో వాళ్ళు ఎవరూ రాలేదు. ఏదో పక్కన వాళ్ళు ఆమె శవం వాళ్ళకేదో అడ్డంగా ఉన్నట్టు వచ్చి తీశారు. కొన్నాళ్ళు ఆ ఇంట్లో నేను ఉన్నాను. ఉన్నావా తిన్నావా అని ఎవరు అడిగేవారు కాదు. ఒకరోజు ఒక ఇనుప సామాన్లు అమ్ముకొని అయినా నన్ను చూసి నాతో వస్తావా అని అడిగాడు అప్పుడు నేను అనుకున్నాను ఈయన చాలా మంచివాడిలా ఉన్నాడని. ఆయనతోపాటు రోజు పనికి వెళ్లేవాడిని. ఆయన ఇనుప సామాన్లు అయితే ఆటోలో వేసేవాడిని. ఆ సామాన్లని తూకం వేసేవాడిని. వాళ్లకి ఏదైనా కావాలంటే తీసుకోవచ్చు పెట్టేవాడిని. కానీ నాకు ఒక్క పూట మాత్రమే అన్నం పెట్టే వాళ్ళు. నాకు అర్థమైంది ఏంటంటే వీళ్ళకి ఒక చేతి మనిషి కావాలి. అదే జీతం తీసుకోకుండా పనిచేసేవాడు ఉండాలి. అందుకే నన్ను వాళ్ళతో తీసుకెళ్లారు. నాకు ఆరేళ్ళు వచ్చేవరకు వాళ్ళ దగ్గర పని చేసే వాడిని వేరే బతుకు తెలియదు కాబట్టి. ఆ తర్వాత ఒక టీ కొట్టులో పనిచేసేవాణ్ణి. జీతం ఇవ్వరు. కానీ ఎన్ని టీలు ఐనా తాగొచ్చు. అందుకే ఒక రోజుకి సుమారు ఆరేడు టీలు తాగే కడుపు నింపుకునే వాడిని. ఆ తర్వాత ఒక పెంచర్ షాప్ లో పని చేసే వాడిని. నేనే వెళ్లి పని అడిగాను కాబట్టి జీతం ఇవ్వనన్నారు. కావాలంటే రోజుకి రెండు పూటలు భోజనం పెడతాం అని అన్నారు. సరే అని ఒక హొటల్లో పని దొరికే వరకు అక్కడే పని చేశాను. కొన్నాళ్లకే ఒక హొటల్లోలో పని దొరికింది. వాళ్ళేమన్నారంటే.. ఎంత భోజనమైనా చెయ్యొచ్చు. కానీ, అందరూ తిన్న తరువాత మాత్రమే తినాలి అని అన్నారు. సరే అని ఆ పనిలో చేరిపోయాను కానీ, చాలా సార్లు భోజనం అయిపోయింది, చివరికి ఏమీ మిగలదు. అలాంటప్పుడు నీళ్లు తాగే పడుకునే వాళ్ళం.

(ఇంకా ఉంది)



రచయిత్రీ
ధాత్రి

## మహిళా భద్రతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**అత్యాచార నేరస్థులకు అండ జగన్ జమానా**

| సంవత్సరం | మహిళలపై నేరాలు | అత్యాచారాలు | మహిళల మిస్సింగ్ | చిన్నారుల మిస్సింగ్ |
|---|---|---|---|---|
| 2019 | 17,746 | 1104 | 6252 | 2186 |
| 2020 | 17,089 | 1105 | 7057 | 2374 |
| 2021 | 17,752 | 1204 | 3358 | 3358 |
| 2022 | 25,503 | 621 | - | - |
| సైకో రెడ్డి పాలనలో మహిళలపై మొత్తం జరిగిన నేరాల సంఖ్య | | | | 2,04,414 |

తన ఐదేళ్ల అరాకచ పాలనలో మహిళలపై 2 లక్షలకు పైగా నేరాలు నమోదైతే ఒక్క నిందితుణ్ణీ శిక్షించని జగన్ రెడ్డి తన విష పత్రికతో కూటమి ప్రభుత్వంపై విష ప్రచారం చేయడమే అజెండాగా వ్యవహరిస్తున్నాడు. తల్లికి, చెల్లికి న్యాయం చేయని జగన్ మహిళలకు ఏం చేస్తాడు. పిన్నమ్మ తాళి తెంచిన నేరస్తుల్ని కాపాడుతున్న జగన్ రెడ్డి రాష్ట్రంలోని మహిళలకు ఏం న్యాయం చేస్తాడు. దళిత యువకుడు డ్రైవర్ సుబ్రహ్మణ్యాన్ని హత్య చేసి చిన్న వయస్సులో ఉన్న ఆయన భార్య తాళి తెంచిన నేరస్థుని కాపాడుతున్న జగన్ రెడ్డి మహిళలకు ఏం చేస్తాడు. ఫుల్ టైం బెంగుళూరులో గడుపుతూ పార్ట్ టైం రాజకీయాలు చేస్తున్న జగన్ రెడ్డిని ప్రజలు ఛీ కొట్టినా తీరు మారడం లేదు. కూటమి ప్రభుత్వం మహిళా రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. గడిచిన ఐదేళ్లుగా మహిళలపై జరిగిన నేరాల తీరును పరిశీలిస్తే 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలపై నేరాలు గణనీయంగా (24.8 శాతం) తగ్గాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. నేరాలకు పాల్పడిన వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవడం, నిందితులను అరెస్ట్ చేయటం వంటి చర్యలతో అత్యాచారాలు, కిడ్నాప్‌లు, వరకట్న సంబంధిత నేరాలు, మరియు వేధింపులు గణనీయంగా తగ్గాయి. అనకాపల్లి జిల్లాలో బాలిక హత్య ఘటనలో నిందితుణ్ణి పట్టుకోవడానికి 20 ప్రత్యేక టీమ్‌లను ఏర్పాటు చేసింది. శిక్షిస్తారనే భయంతో నిందితుడు ఆత్మహత్య చేసుకున్నాడు. చీరాలలో యువతిపై అత్యాచారం, హత్య ఘటనపై చంద్రబాబు డీజీపీతో స్వయంగా మాట్లాడటమే కాకుండా హోంమంత్రిని చీరాల పంపించారు. 48 గంటల్లో నిందితులను అరెస్ట్ చేశారు. ఇవే కాక 42 ఇతర కేసుల్లో సైతం నిందితులని అరెస్ట్ చేసారు. పుంగనూరులో మృతి చెందిన అస్పియా ను వెతకడం కోసం 12 పోలీస్ బృందాలు, రెండు డాగ్ స్క్వాడ్ బృందాలు 4 రోజుల పాటు గాలించాయి. ముగ్గురు నిందితులని అరెస్ట్ చేయడం జరిగింది. హోమ్ మంత్రితో కూడిన ముగ్గురు మంత్రుల బృందం బాధిత కుటుంబాన్ని పరామర్శించింది. ముఖ్యమంత్రి పాప తండ్రితో ఫోన్లో మాట్లాడి ధైర్యం చెప్పారు. కానీ వైసీపీ నేతలు మహిళలకు భద్రత లేదన్నట్టు అబద్ధపు ప్రచారం చేస్తున్నారు. మహిళా రక్షణ గురించి మాట్లాడే హక్కు జగన్ రెడ్డి, వైసీపీ నేతలకు ఎక్కడిది? జగన్ రెడ్డి హయాంలో పెంచి పోషించిన గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యం వల్ల మృగాళ్ళుగా మారిన వాళ్ళు మహిళలపై, చిన్నారులపై అఘాయిత్యాలకు పాల్పడుతుంటే ఆ పాపం మీది కాదా ? అబద్ధపు ఆరోపణలు చేస్తున్న వైసీపీ వారిని ఆధారాలు చూపండి, చర్యలు తీసుకుంటామని పోలీసులు కోరితే దానికి మీ పెయిడ్ వర్కర్ శ్యామల చేత ప్రెస్ మీట్ పెట్టించి అబద్ధాలు చెప్పిస్తారా ? జగన్ రెడ్డి హయాంలో నేరస్థులను పట్టుకోవడానికి బదులుగా ప్రశ్నించడమే పాపమన్నట్లుగా ప్రశ్నించిన వారిని అక్రమ అరెస్ట్‌లు చేయడానికి పోలీసులను ఉపయోగించినప్పుడు మీ నోర్లు ఏమయ్యాయి.

**నేరస్థులకు అండగా జగన్ రెడ్డి :**

జగన్ రెడ్డి వైఫల్యం కారణంగా గత ఐదేళ్లు ఏపీ అత్యాచారాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. పైకి అక్కచెల్లెమ్మలని కపట ప్రేమ చూపుతూ మహిళా భద్రతను గాలికొదిలేశాడు. నిందితులను అండగా నిలిచాడు. జగన్ రెడ్డి ఇంటి సమీపంలో ఎస్సీ యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే నిందితుడు వెంకటరెడ్డిని ఐదేళ్ల పాటు అరెస్ట్ చేయకుండా చోద్యం చూసి ఇప్పుడు మహిళల రక్షణ గురించి మాట్లాడే నైతిక అర్హత లేదు. ఆగస్టు 15వ తేదీన రమ్య అనే ఎస్సీ యువతిని నడిరోడ్డుపై యువకుడు నరికి చంపినప్పుడు మాట్లాడలేదేం? విశాఖలో ఎస్సీ బాలికపై 10 మంది మృగాళ్లు అత్యాచారం, నెల్లూరు జిల్లాలో విదేశీ యువతిపై మృగాళ్ల దాడి వంటి ఘటనలు మహిళా భద్రత విషయంలో నిర్లక్ష్యం మహిళా రక్షణ పట్ల మీ చిత్తశుద్ధి ఏపాటిదో తెలియజేస్తాయి. మీ హయాంలో మహిళలపై ఇన్ని నేరాలు జరిగితే ఒక్క రోజైనా స్పందించావా జగన్ రెడ్డి ? వైసీపీ పాలనలో మహిళలు, చిన్నారులపై జరిగిన దారుణాలపై నేషనల్ క్రైమ్ బ్యూరో (NCRB-2023) వెల్లడించిన వాస్తవాలను చూస్తే మహిళా భద్రత విషయంలో జగన్ రెడ్డికి ఏపాటి చిత్తశుద్ధి ఉందో కళ్లకు కడుతుంది.

- NCRB ప్రకారం ఒక్క 2022లోనే మహిళలపై 25,503 నేరాలు జరిగాయి. 601 అత్యాచారాలు,180 అత్యాచార యత్నం ఘటనలు వెలుగుచూశాయి. దళిత మహిళ హోంమంత్రిగా ఉన్న సమయంలోనే 248 మంది దళిత మహిళలపై తీవ్రమైన దాడులు జరగ్గా, 58 మంది దళిత మైనర్లు అత్యాచారానికి గురికావడం జగన్ రెడ్డి భద్రతా వైఫల్యానికి నిదర్శనం.
- జాతీయ స్థాయిలో మహిళలపై నేరాల రేటు 66.4 శాతం కాగా, ఏపీలో మాత్రం 96.2 శాతం నమోదు కావడం మహిళా భద్రతలో జగన్ రెడ్డి డొల్లతనాన్ని తెలియజేస్తోంది.
- వైసీపీ పాలనలో 30,196 మంది మహిళలు మిస్సవటం మహిళా రక్షణలో జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తోంది.

**- సౌజన్య బొర్రా, అనలిస్ట్**

జనస్వరం
www.janaswaram.com
తెలంగాణ

# వెంకటగిరిలో సద్దుల బతుకమ్మ సంబరాలలో మహమ్మద్ అజరుద్దీన్

**హైదరాబాద్ అక్టోబర్ 10, జనస్వరం :** దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలంగాణలో అతి ప్రతిష్టాత్మకంగా జరుపుకునే బతుకమ్మ పండుగ ఒక్కటి. ప్రతి ఆడపడుచు, చిన్న పెద్ద తేడా లేకుండా బతుకమ్మతో ఆటపాటలు చేస్తుంటారు. నేడు సద్దుల బతుకమ్మ చివరి రోజు నా వాడవాడలా బతుకమ్మ పూలతో పేర్చి ఆటపాటలతో అమ్మవారిని స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం వెంకటగిరిలో ఘనంగా సద్దుల బతుకమ్మ కార్యక్రమం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ క్రికెట్ కెప్టెన్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే మహ్మద్ అజరుద్దీన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా బతుకమ్మ కార్యక్రమాన్ని యూసుఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ నాయకులు ఫెరోస్ ఆధ్వర్యంలో నిర్వహించి మహిళలకు బహుమతులు పంచారు. ప్రతి ఇంటి ముంగట రంగురంగుల ముగ్గులతో వాకిలిని అలంకరించి పూలలతో తయారు చేసిన బతుకమ్మను పేర్చి ఆటపాటలతో ఆడి అమ్మవారిని కొనేటిలో నిమార్జనం చేశారు.







# దసరా నవరాత్రి ఉత్సవాలలో నగేష్ ముదిరాజ్ ప్రత్యేక పూజలు

**హైదరాబాద్ అక్టోబర్ 10, జనస్వరం :** : దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ముషీరాబాద్, రాంనగర్, అడిక్మెట్ డివిజన్ లో ఉన్న అమ్మవార్ల ఆలయాలను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన బి ఆర్ ఎస్ నాయకుడు నగేష్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో ఆయన మాత జాగరణ, అన్న ప్రసాద కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆర్గనైజర్లు పెండెం శ్రీనివాస్, గోపాల్, చక్రం గార్లకు దసరా నవరాత్రుల శుభాకాంక్షలు తెలిపారు.



# జిల్లా ఎస్పీ వి.రత్న ఆదేశాలతో ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం

**పుట్టపర్తి, అక్టోబర్ 10, జనస్వరం :** జిల్లా ఎస్పీ ఆదేశాలతో గురువారం జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు,మహిళా పోలీసులు, స్వచ్ఛంద సంస్థ సిబ్బంది ఆపరేషన్ స్వేచ్ఛ కార్యక్రమం నిర్వహించారు.మోటార్ మెకానిక్ షాపులు గుజరి షాపులు, కిరాణా షాపుల వద్దకు వెళ్లి 14 సంవత్సరముల లోపు బాలురు పనిచేయుట నేరమని సూచించారు. మైనర్లను పనిలో పెట్టుకొనుట వారి హక్కులకు భంగం కలిగించుట నేరమని తెలియజేయడంతో పాటు మైనర్లను ఎక్కడైనా పనిలో పెట్టుకున్నారని వారికోసం తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు షాపు యజమానులకు వివరిస్తూ, మైనర్లను పనిలో ఉంచుకోవడం నేరమని పోలీస్ అధికారులు, మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సిబ్బంది సూచించారు.



# అత్యంత భక్తిశ్రద్ధలతో శ్రీదేవి శరన్నవరాత్రోత్సవాలు

**చీరాల, అక్టోబర్ 10, జనస్వరం :** చీరాల సంత బజారులోని శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో, దేవస్థాన కమిటీ అధ్యక్షుడు గుంటూరు మాధవరావు పర్యవేక్షణలో, కమిటీ సభ్యుల సహకారంతో శ్రీదేవి శరన్నవ రాత్రోత్సవాలను అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల మూడవ తేదీ నుండి ప్రారంభమైన ఉత్సవాల భాగంగా, ప్రతిరోజు జరిగే ప్రత్యేక పూజలు, అభిషేకాలు, సహస్రనామార్చన, భజనలు ప్రజలను భక్తి పారవశ్యంలో ముంచెత్తుతున్నాయి. శ్రీ జానకి రామ భజన సమాజం, లక్ష్మి సమాజం వారిచే నిర్వహించిన శ్రీ లలితా వాసవీ సహస్రనామ పారాయణ, భజన, కోలాట ప్రదర్శన, అనంతరం కమిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించబడిన పూలంగి సేవా కార్యక్రమం భక్తులను మరింత భక్తి పారవశ్యంలో ముంచెత్తాయి.



# శ్రీదుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలో బీజేపీ నేతల ప్రత్యేక పూజలు

**హైదరాబాద్, అక్టోబర్ 10, జనస్వరం :** శ్రీవిఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బి. నాగరాజ్ బృందం ఏర్పాటు చేసిన శ్రీదుర్గా మాత నవరాత్రి ఉత్సవాలలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బీజేపీ ఇంచార్జ్ లంకాల దీపక్ రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కుంభాల గంగరాజు, పులి రామ్, బడుగు సతీష్, చంద్రమోహన్, లక్ష్మణ్, సందీప్, కొండ శ్రీనివాస్, నాగార్జున తదితరులు అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జగన్ కి రాజకీయ సన్యాసం తప్పదు : మాదిగాని గురునాథం

**చీరాల(విజయవాడ), అక్టోబర్ 10, జనస్వరం:** వరదపై బురద రాజకీయం చేస్తున్న వైసిపి అధినేత, ఎమ్మెల్యే జగన్‌ను ప్రజలు చీత్కరించుకుంటున్నారని, జగన్ చెప్పే అబద్ధాలు వినలేక, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు. ఇక, జగన్ తొందర్లోనే రాజకీయ సన్యాసం తీసుకోక తప్పదని, చీరాల కు చెందిన ప్రముఖ నేత, సోషల్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎస్.డి.ఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు, టీడీపీ రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం అన్నారు. వైసిపి నాయకులు వరదపై బురద రాజకీయం చేస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ గురువారం గురునానక్ కాలనీ లోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంలో మాదిగాని గురునాథం మాట్లాడుతూ, గత ఐదేళ్లలో జగన్ తన అరాచక పాలనతో రాష్ట్రాన్ని సంక్షోభ వైపు నడిపిస్తే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంక్షోభం నుంచి రాష్ట్రాన్ని సంక్షేమం వైపు నడిపిస్తున్నారని కొనియాడారు. రాష్ట్రానికి కేంద్రంలోని అన్ని శాఖల నుంచి నిధులు విజయవంతంగా తీసుకువస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు, ప్రముఖ కంపెనీలతో ఎమ్.ఓ.యు లు చేసుకున్నారని చెప్పారు. ఐ.టి. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్, 10,000 ఉద్యోగాలు కల్పించేందుకు లక్ష్యంగా, విశాఖపట్టణంలో టి.ఎసి.ఎస్‌తో ఎమ్.ఓ.యు చేసుకోవడం శుభ పరిణామమన్నారు. సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సొంగా సంజయ్ వర్మ, విజయవాడ పార్లమెంట్ నియోజకవర్గ కార్యదర్శి కొట్టేటి హనుమంతరావు, టీడీపీ నాయకులు పలగాని కిషోర్ పాల్గొన్నారు.



# దొంగను పట్టుకున్న వారికి సత్కారం

**జనస్వరం, హైదరాబాద్ 10, జనస్వరం ::** గొలుసు దొంగని చాకచక్యంగా పట్టుకున్న కే. శవ, ఏ. తేజ ను డిసిపి విజయ్ కుమార్ గురువారం సత్కరించారు. వివరాలకు వెళితే 8వ తేదీ నాడు అమీర్పేట్, సారథి స్టూడియో దగ్గర ఒక అమ్మాయి ఆఫీస్ కి వెళ్తున్న క్రమంలో తమిళనాడుకు చెందిన నితిన్ అనే యువకుడు 22 సంవత్సరాలు అతను వెనుక నుంచి వచ్చిఅమ్మాయి మెడల నుంచి గొలుసు దొంగతనం చేస్తున్న క్రమంలో, ఈ దృశ్యాన్ని గమనించిన కే.శివ, ఏ.తేజ చకచక్కగా దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఇటి విషయమై దొంగని రిమాండ్ పంపించడం జరిగిందని మధుర నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసు మీడియాకు తెలియజేశారు. ఈ క్రమంలో డిసిపి వెస్ట్ జోన్ విజయకుమార్, అడిషనల్ డిసిపి హనుమంతరావు దొంగను పట్టుకోవడంలో ధైర్యం చూపించిన శివని, తేజని సత్కరించారు.





# టిడిపి కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉండటమే టిడిపి ఎజెండా

**బాపట్ల, అక్టోబర్ 10, జనస్వరం :** టిడిపి కార్యకర్తల కుటుంబాలకు ఎల్లవేళలా అండగా ఉండటమే తెలుగుదేశం పార్టీ ఏజెండా అని, పార్టీ కార్యకర్తలను ఆదుకోవడంలో, తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ ముందు వరసలో ఉంటుందని, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ అన్నారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని కర్లపాలెం మండలం పెరలి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త దబ్బకూటి నాగేశ్వరరావు, ఇటీవల రోడ్డుప్రమాదంలో మృతి చెందారు. ఈ విషయాన్ని బాపట్ల ఎమ్మెల్యే నరేంద్ర వర్మ లోకేష్ కి తెలియచేయగా, లోకేష్ వెంటనే స్పందించి, తెలుగుదేశం పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ డిపార్ట్మెంట్ నుండి రూ.2 లక్షల రూపాయలు మంజూరు చేయగా, ఆ చెక్కును ఎమ్మెల్యే నరేంద్ర వర్మ, బాధిత కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కర్లపాలెం మండల, పేరలీ గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అమ్మవార్లకు ప్రత్యేక పూజలు

**వేటపాలెం, అక్టోబర్ 10, జనస్వరం:** చీరాల నియోజకవర్గ పరిధిలోని వేటపాలెం మండలం, ఆణుమల్లిపేటలోని శ్రీ మహా లక్ష్మమ్మ చెట్టు మందిరం వద్ద శ్రీ బతకమ్మ ఉత్సవాలు ఎనిమిదో రోజు జరిపారు. అమ్మవారికి అత్యంత ప్రీతిపాత్రమైన వెలగ పండుతో నివేదన చేసి, లలితా సహస్రనామ పారాయణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి సుహాసిని పూజ, కుమారి పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ప్రత్యేక ఉభయదాతలుగా సహకారం అందించిన చీదేళ్ళ రామమోహన్ రావు, ధర్మపత్ని బాలా త్రిపుర సుందరి కుటుంబ సభ్యులను, శ్రీ మహాలక్ష్మమ్మ తల్లి, శ్రీ బతకమ్మ తల్లి ఆశీర్వదించి, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని ప్రార్థించారు. తొలుత అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేసి, భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.



# టీచరమ్మకు చిరు సత్కారం

**ముధోల్, అక్టోబర్ 10 జనస్వరం :** భోరిగాం గ్రామానికి చెందిన గట్టు స్వప్న తన తల్లిదండ్రులు మరియు భర్త సహకారంతో పేదరికాన్ని జయించి డీఎస్సీ 2024లో స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్ విభాగంలో జిల్లా స్థాయిలో రెండవ స్థానంలో ఎంపిక కావడం ద్వారా యువతకు ఆదర్శంగా నిలిచింది. స్వప్నకు ఇటీవల ఎల్బి స్టేడియంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ గౌరవాన్ని స్వప్న పొందడంపై సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నిర్మల్ జిల్లా చైర్మన్ విఠల్ కాంబ్లే స్వప్న నివాసం వద్ద ఆమెను శాలువాతో సత్కరించారు. అనంతరం కాంబ్లే మాట్లాడుతూ, స్వప్న విద్యాభ్యాసం ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభమై కళాశాల వరకు సాగిందని, ఆమె సాధించిన విజయానికి కారణం ఆత్మవిశ్వాసమని అభినందించారు. ఈ కార్యక్రమంలో బాబు, లింగం, హన్మాండ్లు, గిరి, రవి, రాజు, ముత్యం, దేవన్న, ప్రశాంత్, అఖిల్, ముత్తన్న నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# సబ్ కలెక్టర్ ఉమా శంకర్ అకస్మిక తనిఖీ

**బొంరాస్ పేట, అక్టోబర్ 10 (జనస్వరం)** : మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయాలను సబ్ కలెక్టర్ ఉమా శంకర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించి, ధరణి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.





అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి హాజరు రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ శిరీష, రెవెన్యూ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొంరాస్ పేటలో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**బొంరాస్ పేట, అక్టోబర్ 10 (జనస్వరం) :** మండల పరిధిలోని తుంకీమెట్ల దుర్గామాత సన్నిధి,బురాన్ పూర్, బొట్లవాని తండా, దేవుల నాయక్ తండాలో గురువారం సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బంతి, గునుగు తంగేడు పూలతో మహిళలు అందంగా బతుకమ్మను పేర్చి "చిత్తు చిత్తుల బొమ్మ శివుని ముద్దుల గుమ్మా బంగారు బొమ్మ దొరికేనమ్మో ఈ వాడలోనా" అనే పాటలకు మహిళలు ఆడి పాడారు.అనంతరం నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామస్తులు, చిన్నారులు, మహిళలు పాల్గొన్నారు.



# ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి

**బాపట్ల, అక్టోబర్ 10, జనస్వరం :** ప్రజా ప్రతినిధులు, అధికారులు జవాబుదారీ తత్వంతో పని చేయాలని, ఏ మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సహించే ప్రసక్తే లేదని, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు స్పష్టం చేశారు. బాపట్ల నియోజకవర్గ పరిధిలోని పిట్టల వాని పాలెం లో నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో, ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని, ప్రజలందరికీ నిత్యం అందుబాటులో ఉండాలని అన్నారు. అదే విధంగా, మండలంలో జరుగుతున్న మరియు జరగాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలోని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా అధికారులు దృష్టి పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీపీ సీతారామ రాజు, ఎం.పి.డీవో సత్యనారాయణ, మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.




# నేడు కొడంగల్ రానున్న తిరుపతిరెడ్డి

**కొడంగల్, అక్టోబర్ 10 (జనస్వరం)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమీకృత గురుకుల పాఠశాలను ప్రారంభించేందుకు సిద్ధమైంది.దానిలోని భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత ఇలాకా కొడంగల్ పరిధిలోని పాత కోడంగల్ లో శుక్రవారం ఉదయం 10:30 గంటలకు సమీకృత గురుకుల భవన నిర్మాణానికి భూమి పూజ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తిరుపతిరెడ్డి హాజరుకానున్నట్లు ఆయన వ్యక్తిగత సహాయకులు సైదులు యాదవ్ తెలిపారు.



# ఈ నెల 14న పిజిఆర్ఎస్ ప్రజా విజ్ఞప్తుల స్వీకరణ రద్దు

**నంద్యాల అక్టోబర్ 10 జనస్వరం** : ఈ నెల 14 తేదీ పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు, మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ ఉన్న నేపథ్యంలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం తెలిపారు. సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని సెంటినరీ హాలులో నిర్వహించే "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జిల్లా ప్రజలు వ్యయ ప్రయాసల కోర్చి జిల్లా కేంద్రానికి రావద్దని కలెక్టర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.



## గుత్తెనదీవిలో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలింపు




**అమలాపురం జనస్వరం అక్టోబర్ 09 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం ఐ.పోలవరం మండలం పరిధిలోని గుత్తెని దీవి రేపు వద్ద గత కొద్ది రోజుల నుంచి సుమారుగా 50 ఇంజన్ పడవలపై గరుకు ఇసుకను తరలిస్తున్నారు ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను ఐదు 70సీ.ఎక్ మిషన్లతో సుమారుగా 150 నుంచి 200 ట్రాక్టర్లకు ఎగుమతి చేస్తున్న వైనం ? తెల్లవారుజామున ఒంటి గంట నుంచి ప్రారంభించి 10 గంటలకల్లా ముగించి ఎక్కడి దొంగలు అక్కడే గప్ చిప్ అన్నట్టు సచివాలయ సిబ్బంది వచ్చేసరికి వారంతా సద్దుమణిగిపోతున్నారు. అక్రమంగా గరుక ఇసుకను ట్రాక్టర్ల పై తరలించకపోయి ఇసుకాసురులు వేలకి వేలు డబ్బులను దండుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండు కొడుతున్నారు జరుగుతున్న స్థానిక రెవెన్యూ యంత్రాంగం అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఎక్కడా కూడా ఇసక త్రవ్వకాలు ఇసుక డంపింగ్ స్టోరేజీలో కూడా ఎక్కడా లేవని కలెక్టర్ ఉన్నతాధికారులు మీడియా ముఖంగా తెలియజేస్తున్నారు. కానీఉన్నతాధికారుల ఆదేశాలు బేకా తారు చేస్తూ యదేచ్ఛగా ఇసుకను తరలిస్తున్న అధికారులు మాత్రం స్పందించడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు.

## ఎంఎస్ఎంఈ పథకం ద్వారా చేతి వృత్తిదారులకు ప్రభుత్వం ఆసరా



**దెందులూరు, అక్టోబర్ 10: (జనస్వరం) :** దెందులూరు మండలంలో ప్రభుత్వ లక్ష్యాలు కనుగొనంగా మహిళ డ్వాక్రా సంఘాల నిర్వహణ మహిళల అభివృద్ధి సంక్షేమం ప్రభుత్వ పథకాల అమలుకు పూర్తిస్థాయిలో బాధ్యత కృషి చేస్తానని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మరియు స్థానిక ఉన్నతాధికారులు ప్రజాబంధుల సహాయ సహకారాలతో వెలుగు శాఖను మరింత ముందుకు తీసుకునేందుకు కృషి చేస్తానని దెందులూరు మండలం వెలుగు శాఖ ప్రాజెక్ట్ అసిస్టెంట్ మేనేజర్ పులి సురేష్ కుమార్ అన్నారు. గురువారం దెందులూరు వెలుగు శాఖ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ మహిళలు గ్రూపుల్లో సభ్యులయి ఉండి యూనిట్ఏ ర్పాటు చేసుకొని వారికి అవసరమైన ఆర్థిక ఇబ్బందులను పరిష్కరించుకునేందుకు మహిళలని లేట్ ఎంటర్ప్రైజెస్ చేతి వృత్తి పనులను బట్టి బ్యాంకుల్లో షూరిటీతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా మహిళల సంఘాల గ్రూప్ సభ్యులు ఉంటే వారి యొక్క యూనిట్ ఏర్పాటు చేసుకొని మరింత అభివృద్ధికి లక్ష నుండి 5 లక్షల వరకు రుణాలు పొందే అవకాశం ఉందని అన్నారు. ఈ రుణాలను వ్యాపారం మరియు చేతివృత్తుల వారు నిజంగా యూనిట్ ఏర్పాటు చేసుకొని ఆర్థికంగా కొంత ఇబ్బందులు ఉన్నప్పుడు మరింత వ్యాపారం విస్తరించుకునేందుకు ప్రభుత్వం ఈ రుణాలను సామాన్యత మండల పరిధిలోని బ్యాంకుల ద్వారా అందించడం జరుగుతుందని అన్నారు.

## దుర్గమ్మ భక్తులకు కడియం మొక్కల ప్రసాదం

### - ఉచితంగా పంపిణీ చేసిన టివిసి ట్రస్ట్ అధినేత చక్రవర్తి



**కడియం, ఆక్టోబర్ 10 (జనస్వరం) :** దసరా శరన్నవరాత్రి మహోత్సవాలలో విజయవాడ ఇంద్రకీలాద్రి పై కొలువైన దుర్గమ్మ తల్లి ని దర్శించుకున్న భక్తులకు కడియం టీవీసి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలురకాల మొక్కలను ప్రసాదంగా పంపిణీ చేశారు. కడియం మండలం బుర్రిలంక కు చెందిన ప్రముఖ నర్సరీ రైతు,టివిసి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు తాడాల విష్ణు చక్రవర్తి సమకూర్చిన మొక్కలు తన కుటుంబ సభ్యులు విజయవాడ వెళ్లి భక్తిశ్రద్ధలతో స్వయంగా పంపిణీ చేశారు. దుర్గ ప్రసాదంలా భావించి



ఈ మొక్కలను తీసుకెళ్ళేందుకు భక్తులు పోటీపడ్డారు. వివిధ పూజలు, వ్రతాలు, నోములకు ఉపయోగపడే కదంబ, తులసి, మారేడు, నేరేడు, ఉసిరి,జమ్మి వంటి వివిధ రకాల మెక్కలను ప్రసాదం రీతిన ఉచితం గా పంపిణీ చేసిన టివిసి ట్రస్ట్ చక్రవర్తి కుటుంబ సభ్యులను ఆలయ ఇఓ,డిప్యూటీ కలెక్టర్ కెఎస్.రామారావు, ఇఈ కెవిఎస్ఆర్ మూర్తి శ్రీమతి రమాదేవి, డిప్యూటీ ఇఈ రవీంద్ర, ఎఇ రామకృష్ణ,భానుచందర్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అభినందించారు. అలాగే ఇంద్రకీలాద్రిపై ఆలయ ప్రాంగణంలో సుందరంగా అమర్చిన అలంకరణ మొక్కలను కూడా కడియం నర్సరీల నుండి చక్రవర్తి పంపించారు.

## బదిలీ పైన వెళ్లిన సీసీలకు ఘనంగా సన్మానం

**ఓడీ చెరువు, అక్టోబర్ 10, జనస్వరం :** సత్యసాయి జిల్లా ఓబుల దేవర చెరువు గౌనిపల్లి గ్రామంలో నూతన ఏపీఎం రవీంద్ర,నూతన సీసీ సోమశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో సీసీలకు శ్రీనివాసులు, ఏం భూషణ్ కి గురువారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆనిమేటర్లు రమాదేవి, మంజలమ్మ, రామచంద్ర, సుధాకర, మూర్తీ దీపిక, ఉషా, శ్రావణి, హేమవతి, టిడిపి నాయకులు బోయపల్లి శివారెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, రాజగోపాల్, డీలర్ శివ నారాయణ, స్కూల్ కమిటీ చైర్మన్ మవిటీ రాజేష్, పలక గంగన్న, మునిస్వామి, పూజారి సుధాకర తదితరులు పాల్గొన్నారు.



## వరద బాధితుల కోసం పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల సాయం విలువ కట్టలేనిది

### - ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.25 లక్షల చెక్ అందజేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**పుట్టపర్తి, అక్టోబర్ 10, జనస్వరం :** విజయవాడ వరద బాధితుల సహాయార్థం కోసం పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల తరపున 25 లక్షల చెక్కును పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి లు రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నారా లోకేష్ బాబుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సాయం చెక్ ను అందజేశారు. విజయవాడ అమరావతిలోని ప్రభుత్వ సచివాలయంలో ఉన్న మంత్రి నారా లోకేష్ ఛాంబర్ లో గురువారం వారు ఈ చెక్ ను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ బాబు మాట్లాడుతూ,కష్టాల్లో ఉన్న వరద బాధితులను ఆదుకునేందుకు ఎంతో మానవత్వం చూపి ముందుకు వచ్చిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు మరియు ఆ నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి గారికి ప్రభుత్వం తరఫున,నా తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు. అభివృద్ధిలో ఎంతో వెనుకబడి జిల్లాల్లో సత్యసాయి జిల్లా ఒకటి అన్నారు.ముఖ్యంగా ఆపదలో ఉన్న విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు ఎంతో మంచి ఉద్దేశ్యం తో వారికి అన్ని విధాలుగా మేమున్నాం...అంటూ వరద బాధితులకు ఆర్థికంగా



సాయం అందించిన పుట్టపర్తి నియోజకవర్గ ప్రజల మేలు ఎన్నటికీ మర్చి పోలేమని అన్నారు.కష్టాల్లో ఉన్నప్పుడు వారికి ధైర్యంగా నిలబడే నిబద్ధత ఉన్న నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అని పేర్కొన్నారు. వారి బాటలో ఎంతో మంది తమ వంతు సహాయంగా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చారు.ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున,టీడీపీ తరపున వారికి కృతజ్ఞతలు తెలిపారు.

పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలు వరద బాధితులకు ఇది వరకే గన్నవరం,మైలవరం నియోజ వర్గాల్లో ఉన్న వరద బాధితులకు సుమారు రూ. 50 లక్షలు విలువ చేసే ఆహార ధాన్యాలను కూడా బాధిత కుటుంబాలకు మా టీడీపీ ఎమ్మెల్యేలు వసంత కృష్ణ ప్రసాద్ యార్లగడ్డ వెంకట్రావు నియోజక వర్గాల్లో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు.అలాగే ఈరోజు రూ.25 లక్షల రూపాయలు విరాళంగా అందించిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి ప్రభుత్వం తరపున,టీడీపీ తరపున నారా లోకేష్ బాబు వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు చేయడంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రత్యేకంగా గుర్తింపు ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఇలా సేవ చేయడంలో పల్లె రఘునాథరెడ్డి ఎప్పుడు ముందు ఉంటారని అందుకు ఆయన పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రజలకు అందించిన సేవలే ఇందుకు నిదర్శనం అని మంత్రి నారా లోకేష్ బాబు మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు.

## రైల్వే లైన్ నిర్మాణ పనులు చేపట్టాలి - జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్

### - ఎట్టి పరిస్థితుల్లో రైల్వే లైన్ నిర్మించాలి- రాజోలు ఎమ్మెల్యే

**అమలాపురం, జనస్వరం అక్టోబర్ 10 :** కోటిపల్లి- నరసాపురం ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం అమలాపురం కలెక్టరేట్లో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల పరిధిలో ఉన్న సమస్యల పై జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ ,రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ లైన్ డిపార్ట్మెంట్ల అధికారులతో సమావేశమై సమీక్షించారు. గత నెలలో కోటిపల్లి నరసాపురం రైల్వే లైన్ అలైన్మెంట్లో భాగమైన అమలాపురం మండలం బట్నవిల్లి ,మల్కిపురం మండలం గుడిమెళ్ళంక వరకు ఉన్న ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో డిపార్ట్మెంట్ల వారీగా ఉన్న సమస్యలను తెలుసుకోవడానికి రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతున్న గ్రామాలలో వివిధ శాఖల అధికారులతో బృందాలు నియమించి సర్వే చేశారు. ఆయా బృందాలు శాఖల వారీగా ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్లో ఉన్న సమస్యలను గుర్తించి జిల్లా యంత్రాంగానికి నివేదిక సమర్పించారు.ఆయా సమస్యలను పరిష్కరించడానికి క్షేత్రస్థాయి అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. బట్నవిల్లి నుంచి గుడిమెళ్ళంక వరకు రైల్వే లైన్మెన్ కు సంబంధించి క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైల్వే నిర్మాణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. శివకోడు చింతపల్లి దగ్గర




ప్రతిపాదిత రైల్వే లైన్ గెయిల్ పైపైన్ ను క్రాస్ అవుతుందని అక్కడ ఓవర్ బ్రిడ్జి నిర్మించాల్సి ఉంటుందని గెయిల్ అధికారులు జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.మామిడి కుదురు మండలం కొండాలమ్మ చింత వద్ద కూడా ఓఎన్జిసి పైప్లైన్లను ప్రతిపాదిత రైల్వే అలైన్మెంట్ లైన్ క్రాస్ అవుతుందని.. పైప్ లైన్లకు డామేజ్ అవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని ఓఎన్జిసి అధికారులు తెలిపినట్లు పేర్కొన్నారు.మల్కిపురం మండలం గుడిమెల్లంక గ్రామంలో 10 ఎకరాల విస్తీర్ణంలో చెరువు ఉందని.. ఆ చెరువు మీద ప్రతిపాదిత రైల్వే లైన్ అలైన్మెంట్ వెళుతుందని.. సంబంధిత గ్రామపంచాయతీ ప్రజలను ఒప్పించే విధంగా చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు.రెవిన్యూ డివిజనల్ అధికారులు తహసిల్దార్లు రైల్వే లైన్ అలైన్మెంట్ లో భాగంగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను తెలుసుకుని పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. శాఖల వారీగా క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను క్రోడీకరించి రైల్వే అధికారులకు అందించడం జరుగుతుందని.. రైల్వే అధికారులు వాటికి తగ్గట్టు అవసరమైన చోట్ల ఓవర్ బ్రిడ్జిలు నిర్మించడం రైల్వే లైన్ అలైన్మెంట్లో చిన్న చిన్న మార్పులు చేసుకోవడం వంటివి చేస్తూ రైల్వే నిర్మాణ పనులు మొదలుపెట్టాలని కలెక్టర్ సూచించారు.

రాజోలు శాసనసభ్యులు దేవ వరప్రసాద్ మాట్లాడుతూ.. రైల్వే లైన్ కోనసీమ ప్రజల చిరకాల స్వప్నమని, కోనసీమ ప్రాంతంలో రవాణా సౌకర్యాలు తక్కువగా ఉన్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ రైల్వేలైన్ను నిర్మించాలన్నారు వ్యవసాయ ఉత్పత్తులను రవాణా చేయడానికి రైల్వే మార్గం చౌకైనదన్నారు.2000 సంవత్సరంలో శంకుస్థాపన చేసిన రైల్వే లైన్ ఇప్పటికీ పూర్తి చేయకపోవడం బాధాకరమన్నారు.ప్రతిసారి రైల్వేలైన్మెంట్లు మారుస్తున్నారని, ఇంతవరకు భూసేకరణ పూర్తి చేయలేదని.. అలైన్మెంట్, భూ సేకరణ పూర్తి చేసి కోనసీమ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమైన రైల్వే లైన్ నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు.రాజకీయంగా అన్ని రకాలుగా రైల్వే నిర్మాణానికి సహకరిస్తామని నిర్మాణ పనులు వేగవంతం చేసి త్వరితగతిన రైల్వే లైన్ పూర్తి చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, అమలాపురం కొత్తపేట రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారులు కే. మాధవి, శ్రీకర్,కతీబ్ కౌశర్ బానో, రైల్వే అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. రామలింగరాజు, వివిధ జిల్లా అధికారులు తహసిల్దారులు, ఓఎన్జిసి గేయిల్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం మారినా అటవీ అధికారులు మారలేదు

### - అక్రమ దందా కొనసాగిస్తున్నరేంజ్ ఆఫీసర్లపై చర్యలు తీసుకోండి
### - పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు



**పెనుకొండ, అక్టోబర్ 10, జనస్వరం :** పెనుకొండ హైవేలో అక్రమంగా చెట్లు నరికి తరలిస్తున్న వాహనాన్ని పట్టుకొని అటవీ అధికారులకు అప్పజెప్పిన హ్యూమన్ రైట్స్ సభ్యులు.హరిలాల్ నాయక్ గంగాధర్ రంజిత్ నాయక్ వాహనాన్ని నిలిపి అటవీ అధికారులకు అప్పగించారు.ఈత తంగం సంవత్సరాలుగా కొనసాగుతోందని ప్రముఖ పర్యావరణవేత్త డాక్టర్ భాస్కర్ నాయుడు డిఎఫ్ఓకు వాట్సాప్ ద్వారా కంప్లైంట్ చేశారు.శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ గ్రామం పరిసర ప్రాంతాల నుండి దాదాపు 20 వాహనాలలో అక్రమంగా ప్రతిరోజు చెట్లు నరికి గ్రామంలోని సామిల్లులకు ఇటుక బట్టీలకు తరలిస్తూ ఉంటారు.ఇది గత ప్రభుత్వ హయాం నుండి జరుగుతూనే ఉంది.ఈ విషయం ప్రతి అటవీ అధికారికి తెలుసు వారికి రావాల్సిన మొత్తం వారికి చేరుతూనే ఉంటుంది ఎన్ని చెట్లు నరికితే వీరికి అంత ఆదాయం. ప్రభుత్వం మారినా అధికారులు మారలేదు.గౌరవ అటవీ శాఖ మంత్రి ఎన్ని హెచ్చరికలుచేసినా వీరు మాత్రం మారలేదు.తక్షణమే జిల్లావ్యాప్తంగా జిల్లా అటవీ అధికారి సామిల్లులను ఇటుక బట్టీలను పరిశ్రమలను తనిఖీలు నిర్వహించి అక్రమంగా నిలువ ఉంచిన కలపను సీజ్ చేసి.పెద్ద ఎత్తున పెనాల్టీలువేసి సంబంధిత అటవీఅధికారులపై చర్యలు తీసుకొని జరిగిన నష్టాన్ని వారి సొంత నిధుల నుండి రాబట్టే విధంగా చర్యలు చేపట్టాలని భాస్కర్ నాయుడు కోరారు. ఇప్పటికైనా అటవీ అధికారులు మారాలని వారు హితవు పలికారు. డీఎఫ్ఓ వెంటనే తనిఖీలు నిర్వహించి అక్రమంగా చెట్లు నరికివేతను ఆపాలని వాట్సప్ ద్వారా సమాచారం అందజేశారు.

## సీఎంఆర్ఎఫ్ కు రూ.3.50 లక్షల విరాళం

### - సీఎం చంద్రబాబుకు అందజేసిన మంత్రి సవితమ్మ



**పుట్టపర్తి, అక్టోబర్ 10, జనస్వరం :** విజయవాడ వరద బాధితులకు ఆర్థిక సాయం నిమిత్తం పెనుకొండ నియోజక వర్గ దాతలు అందజేసిన రూ 3.50 లక్షలను సీఎంఆర్ఎఫ్ కు రాష్ట్ర బీసీ,ఈడబ్ల్యూఎస్ సంక్షేమ,చేనేత మరియు జౌళి శాఖా మాత్యులు ఎస్.సవితమ్మ అందజేశారు.ఈ మేరకు గురువారం మంత్రిమండలి సమావేశం అనంతరం సీఎం చంద్రబాబు నాయుడుకు మంత్రి చెక్ లను అందజేశారు.పెనుకొండ పట్టణానికి చెందిన ప్రగతి,రేవతి, బాబా ఫక్రుద్దీన్,దాదా పీర్,బాబా మహిళా గ్రామ సమాఖ్యల్లోని సభ్యులు అందజేసిన రూ.1.50 లక్షలు, బూదిలి గ్రామానికి చెందిన భ్రమరాంభిక మహిళా సంఘ సభ్యులు ఇచ్చిన రూ.50 వేలు, ఆంధ్రప్రదేశ్ బ్యాంకు రిటైరీస్ ఫెడరేషన్ రూ.లక్ష,పరిగి మండల కేంద్రానికి చెందిన ఇటుక బట్టీ యజమానులు రూ.50 వేలు... ఇలా మొత్తం రూ 3.50 లక్షలను సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత అందజేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ విజయవాడ వరద బాధితులను ఆదుకోడానికి ముందుకొచ్చిన పెనుకొండ నియోజక వర్గానికి చెందిన దాతలను అభినందించారు.ఇదే స్ఫూర్తితో మరికొందరు దాతలు బాధితులను ఆదుకోడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు.

## భద్రకాళీ అమ్మవారికి వైభవంగా లక్ష పసుపు కొమ్ముల పూజ

**ముమ్మిడివరం జనస్వరం అక్టోబర్ 10 :** లోక కళ్యాణార్థం అఖండ సౌభాగ్య ప్రాప్తి కొరకు శరన్నవరాత్రి దుర్గాష్టమి మహా పర్వదినం పురస్కరించుకొని నిత్య కళ్యాణం పచ్చతోరణంగా విరాజిల్లుతున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐ పోలవరం మండలం మురమళ్ళ శ్రీ వీరేశ్వర స్వామి వారి ఆలయం లో లక్ష పసుపు కొమ్ములు పూజా కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా జరిగింది. ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ యనమండ్ర సత్య సీతారామ శర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమమం శాస్త్రోత్తంగా నిర్వహించారు. తొలుత స్థానిక శాసన సభ్యులు శ్రీ దాట్ల సుబ్బరాజు దంపతులు, ఋత్విక్లు, గ్రామస్తులు, భక్తులు పసుపు కొమ్ముల తో గ్రామోత్సవం జరిపారు. గణపతి పూజ, భద్రకాళీ అమ్మవారికి పంచామృతాలు, పళ్ళ రసాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకం జరిపారు మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.లక్ష పసుపు కొమ్ములతో అమ్మవారికి అర్చన చేశారు.అనంతరం కొమ్మలను సర్వాంగ సుందరంగా అలంకరించారు. అమ్మవారి అలంకరణ భక్తులను ఆకట్టుకొంది. మహిళలకు పసుపు కొమ్ములు, కుంకుమ వితరణ చేశారు ఆలయ సహాయ కమీషనర్, కార్యనిర్వాహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ, పర్యవేక్షణ అధికారి కతారి శ్రీనివాస రాజు ఏర్పాట్లు పర్యవేక్షయించారు. కార్యక్రమంలో దాట్ల ఇంద్రరాజు, మాజీ ఛైర్మన్లు శ్రీ జంపన భీమా రాజు, శ్రీ కతారి రమ వెంకట సుబ్బరాజు, దాట్ల రామకృష్ణంరాజు గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వైభవోపేతంగా చండి హోమం

**- ప్రత్యేక హోమంలో పాల్గొన్న శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు దంపతులు**

మురమళ్ల : శరన్నవరాత్రి మహా పర్వదినం పురస్కరించుకొని గురువారం చండి హోమ కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది.ఆలయ అర్చకులు బ్రహ్మశ్రీ పేటేటి శ్యామల కుమార్ ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు జరుగుతున్నాయి. స్థానిక శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు దంపతులు, కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత గణపతి పూజ, పంచ గవ్య ప్రాసన,చండి హోమం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. వేదుల హనుమాన్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



Owned by : Sake Naresh (Chairman) - 9642067900, Managed by : Jammu Sai Kalyan (Managing Director) - 7013030690, Mahendra (Sub editor) - 9866140211
REGD NO :APTEL 16144, Mail Id : janaswaramnews@gmail.com Dr.no : 9-35-4A, Illipilli Narasimha Rao Street, Opp KBN College, Kothapeta, Vijayawada - 520001.

# కులమతాలకు అతీతం తారకరామానగర్ - బుజ్జినాయుడు

**రేణిగుంట, అక్టోబర్10 (జనస్వరం) :** కొన్ని సంవత్సరాలపాటు కుల మతాలకు అతీతంగా అందరు కలసి తారకరామా నగర్ లో నివసిస్తున్నామని అందరు ఒకరిని ఒకరు వరసలతో పిలుచుకుంటూ ఆప్యాయంగా ఉన్నామని కావాలనే కొందరు వ్యక్తులు కులం పేరు చెబుతూ భూ కబ్జాలకు పాల్పడుతున్నారని తెలుగుదేశం పార్టీ కరకంబాడి క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు అన్నారు. రేణిగుంట మండలంలోని కరకంబాడి పంచాయతీ తారకరామా నగర్ లో అంబేద్కర్ భవనానికి కేటాయించిన స్థలంలో రెడ్డప్ప అనే వ్యక్తి కి స్థానిక టిడిపి నాయకులకు జరిగిన వివాదంపై గురువారం స్థానిక దళితులతో కలసి టిడిపి నాయకులు మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ బుజ్జి నాయుడు మాట్లాడుతూ తారక రామా నగర్ లో కులమతాలకు అతీతంగా అందరూ కలిసి జీవిస్తున్నామని అన్నారు. 2018లో అప్పటి ఎమ్మెల్యే గోపాలన్న అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించారని అన్నారు. ఆ స్థలంలో కాకుండా మహిళలకు కమ్యూనిటీ హాల్ కట్టేందుకు ఉంచిన స్థలంలో నిన్న రెడ్డప్ప ప్రహరీ కట్టేందుకు పునాదులు తీసారని తెలిపారు. ఎన్నో జాగాలు కబ్జా చేసిన రెడ్డప్ప ఈ స్థలంలో పనులు చేస్తుండటంతో కబ్జా చేస్తున్నారేమో అన్న భయంతో స్థానికులు తో కలిసి టిడిపి నాయకులు అడ్డుకున్నామని తెలిపారు. దళితుల అన్న అంబేద్కర్ అన్న మాకెంతో గౌరవం





ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే సుధీరన్న ఆదేశాల మేరకు మహిళల కోసం కమ్యూనిటీ హాలు దళిత సోదరుల కోసం అంబేద్కర్ భవనాన్ని నిర్మిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలాజీ, వెంకటరత్నం, కే వి చలం, దళిత నాయకుడు ముని, స్థానికులు పాల్గొన్నారు.

# గ్రామీణ రోడ్ల నిర్మాణానికి 13 కోట్ల 43 లక్షలు మంజూరు : దాట్ల సుబ్బరాజు



**ముమ్మిడివరం, అక్టోబర్ 10, జనస్వరం :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో MGNREGS (ఎంజీ నరేగా) నిధులతో రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయి. మొత్తం 13 కోట్ల 43 లక్షల రూపాయల వ్యయంతో సి.సి. రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ముమ్మిడివరం శాసన సభ్యులు దాట్ల సుబ్బరాజు తెలిపారు. ముమ్మిడివరం మండలంలో 15 గ్రామాలలో 33 ప్రాంతాలకు 2 కోట్ల 91 లక్షల రూపాయలతో, కాట్రేనికోన మండలంలో 11 గ్రామాలలో 48 ప్రాంతాలకు 2 కోట్ల 82 లక్షల రూపాయలతో, ఐ పోలవరం మండలంలో 13 గ్రామాలలో 46 ప్రాంతాలకు 4 కోట్ల 26 లక్షల రూపాయలతో, తాళ్ళరేవు మండలంలో 11 గ్రామాలలో 67 ప్రాంతాలకు 3 కోట్ల 43 లక్షల రూపాయలతో సి.సి. రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ రోడ్ల నిర్మాణానికి పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 14వ తేదీ ముమ్మిడివరం మండలంలో, 15వ తేదీ తాళ్ళరేవు మండలంలో, 16వ తేదీ ఐ పోలవరం మండలంలో, 17వ తేదీ కాట్రేనికోన మండలంలో ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు సుబ్బరాజు వెల్లడించారు.

# గెద్దనపల్లి ఉత్తమ సర్పంచ్ కు సన్మానం



**ముమ్మిడివరం జనస్వరం అక్టోబర్ 10 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం ఉత్తమ సర్పంచ్ గా ఎన్నికైన దంతులూరి సీతారామకృష్ణంరాజును గురువారం ఘనంగా సన్మానించారు. గ్రామ ప్రజలు, అధికారులు, అనధికారులు,గెద్దనపల్లిగ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాట్రేనికోన ఎస్సై అవినాష్ ,దాట్ల పవన్, ఆకాశం శ్రీనివాస్ ముదునూరు రంగరాజు, చెల్లి సురేష్, దొమ్మేటి పల్లవి, కార్యదర్శి ఎం టి వి వర్మ వీ ఆర్వో పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కనకదుర్గమ్మ అలంకరణలో అమ్మవారు కటాక్షం



రేణిగుంట, అక్టోబర్10 (జనస్వరం) : రేణిగుంట మండలంలోని అమ్మవారి దేవాలయాల్లో జరుగుతున్న దసరా శరన్నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీ కనకదుర్గాదేవి అలంకరణలో అమ్మవారు భక్తులను కటాక్షించారు. ప్రధానంగా గాజుల మన్యంలో వెలసిన శ్రీ కామాక్షి సమేత మల్లస్వానేశ్వర ఆలయంలో దుర్గాష్టమి పర్వదినాన శ్రీ కామాక్షి అమ్మవారిని దుర్గామాతగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా రామకృష్ణాపురం గ్రామంలో వెలసిన శ్రీ అంకాల పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో శ్రీ కనక దుర్గ దేవి రూపంలో అమ్మవారు భక్తులకు దర్శన భాగ్యం ఇచ్చారు. తెల్లవారుజామున అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించారు. దుర్గాష్టమి పర్వదినాన గ్రామలోని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఉభయ దారులు, ఆలయ నిర్వహకులు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు.

# O.N.G.C. ఓఎన్జిసి కార్యకలాపాలకు వ్యతిరేకంగా ఉప్పూడి గ్రామస్తుల నిరసన



**అమలాపురం, అక్టోబర్ 10 :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం ఉప్పూడి గ్రామంలో ఓఎన్జీసీ (O.N.G.C.) కార్యకలాపాలకు గ్రామస్థులు నిరసన వ్యక్తం చేశారు. గ్రామస్తులు గతంలో బ్లోఔట్ కారణంగా జరిగిన నష్టానికి తగిన పరిహారం అందకుండా, హామీ ఇచ్చిన వైకాపా నాయకులు మాట తప్పారని ఆరోపించారు. నేడు మరలా కార్యకలాపాలు ప్రారంబించడం తగదని గ్రామస్తులు డిమాండ్ చేశారు. సెక్షన్ 30 అమలులో ఉన్నందున ఆందోళనలు జరపడానికి వీలు లేదని పోలీసులు హెచ్చరించారు. ఆందోళనకారులు వేసిన టెంట్‌ను పోలీసులు తొలగించారు. శాంతియుతంగా రహదారి పక్కనే నిరసన తెలుపుతున్న గ్రామస్తులను పోలీసులు అడ్డుకున్నారు, దీనిపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై పురుగు మందు సీసాలతో బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. పురుగు మందు సీసాలను పోలీసులు లాక్కోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

# జాతీయ గ్రామీణ తపాలా దినోత్సవ ర్యాలీ



**తనకల్లు, అక్టోబర్ 10 అక్టోబర్ 10 :** తనకల్లు మండలంలో తపాల సహాయం పథకాలపై అవగాహన కల్పించేందుకు తపాలా శాఖ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి కదిరి సబ్ డివిజనల్ ఇన్స్పెక్టర్ గోవర్ధన్ నాయక్ నేతృత్వం వహించారు. ర్యాలీ ముఖ్య ఉద్దేశం తపాలా శాఖ పథకాల గురించి ప్రజలకు వివరించడం. ర్యాలీలో తపాలా శాఖ వివిధ పథకాలు, ముఖ్యంగా చిన్న పిల్లల కోసం సుకన్య సమృద్ధి యోజన, జి ఏ జి పాలసీ, రూ. 549కే రూ. 10 లక్షల బీమా వంటి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తనకల్లు సబ్ పోస్ట్ మాస్టర్ పీఎం జ్యోతిష్ కుమార్, అసిస్టెంట్ పోస్ట్మాస్టర్లు అనిత, నవీన్ కుమార్, మండలంలోని వివిధ గ్రామాల పోస్ట్మాస్టర్లు, గ్రామీణ తపాలా ఉద్యోగులు పాల్గొన్నారు.

# దుర్గాదేవి అలంకారములో భ్రమరాంబ అమ్మవారు



**పెదకాకాని అక్టోబర్ 10 (జనస్వరం) :** మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా నవరాత్రుల ఎనిమిదవ రోజు దుర్గాదేవి అలంకారములో భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాతలు శ్రీ స్వామి వారి ప్రత్యేక అభిషేకము, అమ్మవారి కుంకుమ పూజలలో పాల్గొన్నారు. భక్తులకు తీర్థ ప్రసాద వితరణ జరిగినవి. సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా కశీవిశ్వేశ్వర భక్తసమాజం, కొండేపాడు వారిచే భజన, వేదాంతం కూచిపూడి ఆర్ట్ ఆకాడమీ, విజయవాడ వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన, ఉషోదయ నాట్యమండలి, చెరుకుపల్లి వారిచే మోహిని భస్మాసుర పూర్తి నాటకం జరిగినవి అని ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.

# మహిసాసురమర్దిని అలంకారంలో అమ్మవారు



**యాడికి అక్టోబర్ 10 జనస్వరం :** యాడికి శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఎనిమిదవ రోజు మహిషాసుర మర్దిని అలంకారంతో అమ్మవారిని అలంకరించారు. అలాగే చండీ హోమం నిర్వహించారు. 8 సంవత్సరాలలోపు చిన్నారులకు 30 (కన్యకా పూజ ) సుహాసిని నిర్వహించారు గుమ్మడికాయ మట్టితో మహిషాసుర దున్నపోతు బొమ్మను చేసి మైలారితో సంహరించడం జరిగింది. వందలాది మందిని భక్తులు పాల్గొన్నారు. అందరికీ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# టిడ్కో చైర్మన్ అజయ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపిన వినుత కోటా

**రేణిగుంట, అక్టోబర్10 (జనస్వరం) :** ఏపీ టిడ్కో చైర్మన్, జనసేన పార్టీ కాన్ఫ్లిక్ట్ మేనేజ్మెంట్ హెడ్ వేములపాటి అజయ్ కుమార్ తిరుపతి విచ్చేసిన సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, వెళ్లి టిడ్కో చైర్మన్ గా ఎంపిక అయిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి, దుశ్శాలువతో సన్మానించి, శ్రీకాళహస్తీశ్వర స్వామి తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని టిడ్కో ఇళ్ళ నిర్మాణాలను పరిశీలించి, త్వరలో టిడ్కో ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేసి పేదలకు అందించాలని కోరడం జరిగింది.






# గోపన్నపాలెంలో కనకదుర్గమ్మ దేవి గ్రామోత్సవం



**దెందులూరు , అక్టోబర్ 10 : (జనస్వరం) :** మండలంలోని గోపన్నపాలెం గ్రామంలో ఉన్న కనకదుర్గమ్మ దేవి అమ్మవారి దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి .దీనిలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు తోట రామకృష్ణ ,కొండేటి హనుమంతు ,జోజి బాబు ,అచ్చారావు గ్రామస్తుల ఆధ్వర్యంలో కనకదుర్గమ్మ దేవి ప్రతిమతో గోపన్న పాలెం గ్రామంలో గ్రామోత్సవం కార్యక్రమాన్ని బ్యాండు సన్నాయిలతో అంగరంగ వైభవంగా కనుల పండువగా చిత్ర విచిత్ర వేషధారణలతో గ్రామోత్సవ ఊరేగింపు నిర్వహించారు. భక్తులు, గోపన్న పాలెం గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పెదకాకాని పల్లాలమ్మ చెరువు ఆక్రమణ వివాదం

**పెదకాకాని, అక్టోబర్ 10 : (జనస్వరం) :** మండలంలోని అరికాలోని పల్లాలమ్మ చెరువు ప్రాంతంలో సర్వేనెంబర్ 905, 1B3లో ఒక రాజకీయ పార్టీకి చెందిన నాయకుడు అధికారులకు ముడుపులు అప్పజెప్పి రేకుల షెడ్డు నిర్మించుకున్న వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఆక్రమణకు సంబంధించి అధికారులు చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేపుతోంది. గతంలో ఇదే ప్రదేశంలో ఒక దళిత వ్యక్తి చెరువు స్థలం ఆక్రమించగా, అధికారులు వెంటనే స్పందించి అతనిపై కేసు నమోదు చేసి స్థలాన్ని ఖాళీ చేయించారు. కానీ ప్రస్తుతం రాజకీయ నాయకుడి ఆక్రమణపై అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనపై అధికారులను సంప్రదించగా, చెరువు పోరంబోకు పంచాయతీకి సంబంధించినదిగా ఉండటంతో, పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తగు చర్యలు తీసుకుంటామని వారు వెల్లడించారు.



# లక్ష గాజులతో అమ్మవారికి అలంకరణ



**దెందులూరు, అక్టోబర్ 10 (జనస్వరం) :** మండలంలోని ఉండ్రాజవరం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దసరా మహోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరుపబడుతున్నవి. ఈ వేడుకలలో భాగంగా గ్రామ మహిళలు అంతా కలిసి అమ్మవారిని లక్ష గాజులతో అత్యంత ప్రసన్న మూర్తిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.గాజుల అలంకారంలో అమ్మవారిని దర్శించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# ముమ్మిడివరం మండలంలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల ఏర్పాట్లు

**ముమ్మిడివరం, అక్టోబర్ 10 (జనస్వరం) :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గంలో పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల నిర్వహణపై మండల ప్రజా పరిషత్ కార్యాలయం మీటింగ్ హాల్లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి కోలా గంగాభవాని బాబ్జి అధ్యక్షత వహించారు. వచ్చే 14వ తేదీ నుండి 20 తేదీ వరకు పల్లె పండుగ వారోత్సవాలు జరగనున్నాయి. ఈ సందర్భంగా 15 గ్రామ పంచాయితీలలో 31 పనులకు రూ. 2 కోట్ల 85 లక్షల రూపాయల నిధులతో శంకుస్థాపనలు జరగనున్నట్లు ప్రకటించారు. సదరు మీటింగులో మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.ఎస్. వెంకటాచార్య, పరిపాలనాధికారి ఎ.ఎన్. శ్రీనివాస్, మండల ఇంజనీరింగ్ అధికారి పి.వి. శ్రీనివాస్, సిహెచ్. గున్నేపల్లి సర్పంచ్ జి.వి.వి. శివరామకృష్ణ (దొరబాబు), సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, MPTC సభ్యులు, సర్పంచులు, APO డి. వెంకటేశ్వరరావు, MGNREGS ఫీల్డ్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మండల సిబ్బంది పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కు శుభాకాంక్షలు : కదిరిప్ప



**పుట్టపర్తి, అక్టోబర్ 10 (జనస్వరం) :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధిష్ఠానము రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా డాక్టర్ చిలక అనిల్ కుమార్‌ని నియమించడంపై శ్రీ సత్య సాయి జిల్లా మాజీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కదిరప్ప శుభాకాంక్షలు తెలిపారు. కదిరప్ప మాట్లాడుతూ, "ఒక వైద్యుడు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ కు అధ్యక్షుడిగా నియమించబడటం శుభ పరిణామం. రాహుల్ గాంధీ ప్రధాని కావాలి, ఆంధ్రప్రదేశ్ సీఎం షర్మిల కావాలి అనే సంకల్పంతో గ్రామస్థాయి నుంచి దళితులు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యలపై చిలక అనిల్ కుమార్ ఆధ్వర్యంలో పనిచేస్తాం," అని అన్నారు. అదేవిధంగా, ఆయన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్‌ను నిర్మాణాత్మకంగా ముందుకు తీసుకెళ్లాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

# పుడావైస్ చైర్మన్ గా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి, అక్టోబర్ 10, జనస్వరం :** పుట్టపర్తి పట్టణాభివృద్ధి సంస్థ వైస్ చైర్మన్ గా జిల్లాజాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కు పూర్తి అదనపు బాధ్యత స్వీకరణ తో ప్రభుత్వం నియమించింది.రాష్ట్రంలోని 14 పట్టణాభివృద్ధి సంస్థల్లో వైస్ చైర్మన్ల నియామకం బాధ్యతలను అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలోపుడా డిప్యూటీ డైరెక్టర్ మల్లయ్య,ఏవో.నర్సారెడ్డి,టి పిఎ రేవాపతి, ప్లానింగ్ సెక్రెటరీ అనిల్ కుమార్ తదితరులు గురువారం జిల్లా కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు వైస్ చైర్మన్ గా ఈ నిర్ణయం అమలు ఉంటుందని ప్రభుత్వ ఆదేశాలు స్పష్టంగా ఉన్నాయన్నారు.



# పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలు పండగ వాతావరణంలో నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్

**పుట్టపర్తి, అక్టోబర్ 10, జనస్వరం :** ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో పండుగ వాతావరణంలో పల్లె పండుగ - పంచాయతీ వారోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్లోని కోర్టు హాల్ నందు ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డ్వామా పి డి,డిపిఓ,పంచాయతీ రాజ్,గ్రామీణ నీటి సరఫరా,ఎంపీడీ ఓలు,పంచాయతీ సెక్రటరీలు,ఏపీఓలు,పంచాయతీ రాజ్,గ్రామీణ నీటి సరఫరా శాఖల ఇంజనీరింగ్ అధికారుల తో జిల్లాలో ఈ నెల 14 నుండి 20 తేది వరకు నిర్వహించే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 14 నుండి 20 వరకు జిల్లాలో గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండగ పంచాయతీ వారోత్సవాలు సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని జిల్లాలో విజయ వంతంగా నిర్వ హించాలన్నారు. ప్రతి పంచాయతీ పరిధిలో ఈ సంవత్సరములో చేసే అభివృద్ధి పనులకు సంబంధించి ఆ గ్రామం లో బోర్డు ఏర్పాటు చేయాలని సంబందించిన అధికారులను కలెక్టర్ ఆదేశించారు.గ్రామీణ నీటి సరఫరా,పంచాయతీ రాజ్ శాఖల ద్వారా గ్రామస్థాయిలో వందకు వంద శాతం పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పంచాయతి సెక్రటరీలు ఉపాధి హామీ పథకం ద్వారా చేపృట్టే పనులను పూర్తిచేయాలని, పంచాయతీ సెక్రటరీలు రెండు రోజులు ముందుగానే గ్రామ స్థాయిలో నిర్వహించే పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాల నిర్వహణకు సంబంధించి టామ్ టామ్ వేయించాలన్నారు.భూమి పూజ చేసే వాటికి సంబంధించి పంచాయతీల్లో ప్రచారం చేయాలని, పంచాయతీ పరిధిలో చేసే అభివృద్ధి కార్యక్రమాలు,భూ పూజ వంటి కార్యక్రమాల పూర్తి వివరాలను ప్రజా ప్రతినిధులకు ముందుగానే తెలియజేయాలని పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు.పంచాయతీరాజ్, నీటి సరఫరా శాఖల ద్వారా పంచాయతీ పథదిలో మంజూరు చేసిన పనులను గ్రామ గ్రౌండింగ్ కు సంబంధించి పంచాయతి సెక్రటరీలు పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు.పంచాయతీ పరిధిలో ఎక్కడెక్కడ ఏఏ పనులు చేసే వాటికి సంబంధించి ఎప్పుడు పూర్తి చేస్తారన్న పూర్తి వివరాలను గ్రామ సభలో ప్రజలకు తెలియజేసే విధంగా బోర్డు



ఏర్పాటు చేయాలన్నారు.ఎస్సీ ఎస్టీ గ్రామాలలో సిసి రోడ్లు,శ్మశాన వాటికల గుర్తించిన వాటికి జిల్లా కలెక్టర్ నిధులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు.436 గ్రామ పంచాయతీలలో,డిడబ్ల్యూఎంఏ ఆధ్వర్యంలో 32 మండలాలలో 1152 పనులకు 78 కోట్ల రూపాయలు ఖర్చు చేయు చున్నామని,డిపిఓ ఆధ్వర్యంలో కొన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు.జీపీ వారీగా మంజూరైన పనుల జాబితాను మండలాలకు తెలియజేయడం జరగాలి.మండలాల వారీగా




గ్రౌండింగ్ (భూమి పూజ) కోసం జీపీ వారీగా తేదీల వారీగా రోడ్ మ్యాప్ షెడ్యూల్‌ను సిద్ధం చేయాలి.భూమి పూజ కోసం ప్రతిపాదించబడిన మంజూరు చేయబడిన పనులు/పనుల అప్‌లోడ్ చేయడం జీపీ కార్యదర్శుల ద్వారా పి ఆర్ వన్ యాప్ లో అప్‌లోడ్ చేయ బడుతుంది.ఈ కార్యక్రమంలో డిపిఓ సమత,డిడబ్ల్యూఎంఏ పీడీ విజయేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సమాయత్తం

**నంద్యాల అక్టోబర్ 10 జనస్వరం :** జిల్లాలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్ని మండలాల తాసిల్దారులు, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సాగునీటి సంఘాల ఎన్నికలపై సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి విష్ణు చరణ్, డిఆర్ఓ పద్మజ, నంద్యాల ఆర్డీఓ మల్లికార్జున్ రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ సుబ్బరాయుడు, కెసి కెనాల్ ఈఈ ప్రకాష్ రెడ్డి, మైనర్ ఇరిగేషన్ ఈఈ రఘురాంరెడ్డి, ఎస్సార్ బీసీ ఎస్ఈ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 16 నుండి జిల్లాలో సాగునీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ప్రారంభమై నవంబర్ 24వ తేదీ వరకు వివిధ దశలలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించనున్న నేపథ్యంలో స్థిరీకరించిన ఆయకట్టుదారుల ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని మండల తాసిల్దారులను, ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. తెలుగు గంగ ప్రాజెక్టు కింద 18 మండలాల్లో స్థిరీకరించిన 1,31,079 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగదారుల సంఘాలు, కేసీ కెనాల్ కింద 18 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,592 ఎకరాలకు సంబంధించి 47 సాగునీటి వినియోగదారుల సంఘాలు, ఎస్సార్ బీసీ కింద 9 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 1,51,925 ఎకరాలకు సంబంధించి 50 సాగునీటి వినియోగదారుల సంఘాలు, మైనర్ ఇరిగేషన్ చెరువుల కింద 18 మండలాల్లో స్థిరీకరించిన ఆయకట్టు 43,200 ఎకరాలకు సంబంధించి 105 సాగునీటి వినియోగదారుల




సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉందన్నారు. ఇందుకు సంబంధించి స్థిరీకరించిన ఆయకట్టును బట్టి ప్రాదేశిక నియోజకవర్గాల వర్గీకరణ ప్రక్రియను చేపట్టాలన్నారు.ఈనెల 16 న షెడ్యూల్ వెలవడనున్న నేపథ్యంలో ఈ మేరకు ప్రాజెక్టుల వారీగా సంఘాల ఓటర్ల జాబితా సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఒక్కో సాగునీటి సంఘం నుండి 6 నుండి 8 మంది సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుందనీ, ఎన్నికైన సాగునీటి సంఘాల సభ్యులు ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ను ఎన్నుకుంటారన్నారు. ఇందుకు సంబంధించి డిఆర్ఓ ఎ.పద్మజ, ఇరిగేషన్ ఎస్ఈ వరప్రసాద్ నోడల్ అధికారులుగా వ్యవహరించనున్నారన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి మాస్టర్ ట్రైనర్లుగా డోన్ ఆర్డిఓ మహేశ్వర్ రెడ్డి, ఏఈఈ విజయ్ కుమార్ ను నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

# రతన్ టాటా మృతి దేశానికి తీరని లోటు

## - మాజీ ఎంపీ కరణం బలరామ్, వైసిపి చీరాల ఇంచార్జి కరణం వెంకటేష్

**చీరాల, అక్టోబర్ 10, జనస్వరం :** ఎంతో మంది ఆదర్శనీయుడైన రతన్ టాటా వంటి మహోనీయుని మృతి, దేశానికి తీరని లోటని, మాజీ ఎంపీ కరణం బలరామ కృష్ణమూర్తి మరియు వైసిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జి కరణం వెంకటేష్ లు రతన్ టాటా మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. దేశభక్తి గల రతన్ టాటా ఎందరికో ఆదర్శంగా నిలిచారని,



అలాంటి వ్యక్తి మరణించడం దేశానికి తీరని లోటు అని వారు అన్నారు. రతన్ టాటా లాంటి గొప్ప వ్యక్తులు చాలా అరుదుగా పుడతారని, దేశానికి, ప్రజలకు, వారి సంస్థల ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా టాటా సంస్థలను ఏర్పాటు చేసి, ఉన్నతమైన వ్యక్తిగా ఎదిగారని పేర్కొన్నారు. గొప్ప వ్యక్తిత్వం మరియు దేశభక్తి గల రతన్ టాటా ఎందరికో ఆదర్శంగా నిలిచారని, ఆ మహానుభావుని పవిత్రమైన ఆత్మకు శాంతి కలగాలని, ఆ దేవునిని ప్రార్థిస్తున్నామన్నారు. రతన్ టాటా కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఆర్‌సిపి పార్టీ నాయకుడు నాగన్న, అతని అనుచరులపై క్రిమినల్ కేసు నమోదు

**కదిరి, అక్టోబర్ 10, జనస్వరం :** శ్రీ సత్య సాయి జిల్లా, కదిరి టౌన్, కోటవారి వీధిలో నివాసం ఉంటున్న మసాల్తి హర్ష వర్ధన్ (వయస్సు: 27, తండ్రి పేరు: ఎమ్. కృష్ణ మూర్తి) 2018 సంవత్సరంలో మునిసిపల్ పరిధిలోని కదిరి గ్రామ రెవిన్యూ పొలంలో, కొత్తగా నిర్మిస్తున్న హిందూపురము-అనంతపురము బైపాస్ రోడ్ వద్ద ఉన్న సర్వే నెంబర్లు: 1780-2, 1778-2, 1778-4, 1778-9, 1778-3లో, మొత్తం 3 ఎకరాల 81 సెంట్ల స్థలాన్ని మూర్తి పల్లి గ్రామస్తుల నుండి కొనుగోలు చేసి, తన పేరుపై కదిరి సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ నందు రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. అయితే, ఇటీవల కాలంలో కదిరి రాయలసీమ కమ్యూనిస్ట్ పార్టీ (ఆర్ సి పి) నాయకులు: 1) నాగన్న, 2) ఇలియాజ్, 3) నాగన్న కుమారుడు అరుణ్, 4) సుగుణమ్మ, 5) హబీబ్, 6) శేఖర్, 7) అల్తాఫ్ ఇంకా మరికొంత మంది వ్యక్తులు కలిసి, వారి పార్టీల పేరుతో, కులాల పేరుతో ఆయన స్థలంలో అక్రమంగా ప్రవేశించి, ఆక్రమించుకున్నారు. వారు స్థలానికి ఉన్న హద్దులను చెరిపేసి, రేకుల షెడ్డులు, చిన్న చిన్న కొట్టాలు మరియు ఇటుకల గోడలు నిర్మించి అక్రమంగా నివాసం ఏర్పాటు చేసుకున్నారు. ఈ విషయంపై ఆయన వారిని అడిగినప్పుడు, వారు తనపై దాడికి వచ్చి, “మరోసారి ఇక్కడికి వస్తే మీ అంతు చూస్తాము” అని బెదిరించారు. ఈ ఫిర్యాదు మేరకు ఆర్ సి పి పార్టీకి చెందిన నాగన్న మరియు అతని అనుచరులపై కేసు నమోదు చేయడం జరిగిందని పోలీసులు తెలిపారు.

# ఆయుధాల పూజ : భారతీయ సంస్కృతిలో విశిష్టత

భారతదేశంలో ఆయుధాల పూజ, అనగా ఆయుధాలకు విశిష్టమైన గౌరవం ఇవ్వడం, అనేక సాంప్రదాయాల పంథాలలో ముఖ్యమైన అంశంగా ఉంటుంది. ఈ పూజ ప్రధానంగా దుర్గామాతా పూజలకు సంబంధించి నిర్వహించబడుతుంది, ముఖ్యంగా నవరాత్రుల సందర్భంలో. ఆయుధాలు కేవలం యుద్ధ సాధనాలు కాకుండా, ధర్మం మరియు అహింసను కాపాడేందుకు ఉపయోగించే శక్తి యొక్క ప్రతీకగా భావిస్తారు. పూజ జరగడం అనేది ప్రత్యేక పద్ధతిలో జరుగుతుంది; ఇందులో ఆయుధాలను శుభ్రం చేసి, పుష్పాలు, కొబ్బరికాయలు, మరియు పంచపాత్రలు సిద్ధం చేస్తారు. ఆయుధాలను శుభ్రంగా ఉంచి, వాటికి పుష్పాలు అర్పించి, ప్రత్యేక మంత్రాలు జపిస్తారు. ఆయుధాలు శక్తివంతంగా మారడానికి ఈ పూజ ముఖ్యమైనది.

భారతీయ సంస్కృతిలో, ఆయుధాల పూజకు ప్రత్యేకమైన ఉద్దేశ్యం ఉంది. అది కేవలం ఆధ్యాత్మిక సమాన్వయాన్ని కలిగి ఉండడం కాదు, బలవంతమైన సాంప్రదాయానికి సంబంధించింది. ఈ పూజ యోధులను, రక్షకులను, మరియు సమాజంలో సానుకూల మార్పుల కొరకు మార్గదర్శకంగా ఉంటుంది. ఈ పూజ ఆధునిక సమాజంలో కూడా ప్రాచుర్యం పొందింది; ఎందుకంటే, అది ప్రజలలో ధైర్యం మరియు ధృఢత్వాన్ని పెంచుతుంది ముఖ్యంగా, ఆయుధాల పూజ నవరాత్రుల సందర్భంగా నిర్వహించడం, ఈ పూజలో మాంసం, ఆలుకలు, మరియు నిత్యాన్నాలను అందించడం ప్రధానంగా జరుగుతుంది. ఇది ఐక్యంగా కూడి, బలమైన రక్షణ కోసం శక్తిని కోరుతుంది. ఆయుధాల పూజలో, దేవతలకు అర్పించిన ఆయుధాలు నిత్యం సమర్థవంతంగా ఉండాలని, బద్ధమైన స్థితిని కాపాడాలని ప్రార్థిస్తారు. ఈ పూజ అనేక ఆధ్యాత్మిక ప్రయోజనాలను కలిగిస్తుంది. మొదటిగా, ఇది భక్తుల్లో భక్తి భావనను పెంచుతుంది. రెండవది, ఇది యువతలో సాంప్రదాయాలను కాపాడటానికి ప్రేరణగా ఉంటుంది. యువత ఈ సంప్రదాయ పూజలో పాల్గొనడం ద్వారా, వారు తమ సాంప్రదాయాలను, సంప్రదాయాలను తెలుసుకుంటారు మరియు వారు అందులో పాల్గొనడానికి సంతోషంగా ఉంటారు. అంతేకాక, ఈ పూజ దివ్యత్వానికి, ధర్మానికి, మరియు యోధత్వానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. ఇందులో, ఆయుధాల పూజ చాలా జ్ఞానం మరియు మంత్రాల ఉల్లేఖనను పరిగణలోకి తీసుకుంటుంది. ఆయుధాల పూజను నిర్వహించడం, శక్తి, రక్షణ, ధర్మం మరియు సాంప్రదాయాల యొక్క పునరుత్పత్తిని సూచిస్తుంది. ఈ విధంగా, ఆయుధాల పూజ భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన మరియు అవినాభావమైన కార్యక్రమంగా ఉంటోంది. ఇది ప్రాముఖ్యత మరియు గౌరవం కలిగి, సాంప్రదాయాలను పునరుత్పత్తి చేసేందుకు, యువతలో మనోభావాలను ఉత్తేజపరుస్తుంది. అందువల్ల, ఆయుధాల పూజ భారతీయ సంస్కృతిలో ఒక ప్రత్యేక స్థానాన్ని పొందింది.



# వక్ఫ్ బోర్డు ఆస్తులు కబ్జా చేస్తే తాట తీస్తాం

## - మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**నంద్యాల అక్టోబర్ 10 జనస్వరం :** రాష్ట్రంలోనూ నంద్యాల జిల్లాలోనూ వోక్స్ బోర్డ్ భూములు ఎవరైనా ఆక్రమణకు గురిచేసిన కబ్జా చేసిన వారి తాటతీస్తామని రాష్ట్ర మైనార్టీ న్యాయశాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ పేర్కొన్నారు. గురువారం వక్ఫ్ బోర్డు భూములను జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వ పాలకుల యేదేచ్ఛగా వక్ఫ్ భూములకు నకిలీ పట్టాలు తయారు చేసుకొని కబ్జాలు చేశారని, వారి చెర నుండి వక్ఫ్ భూములను రక్షిస్తాం అని పేర్కొన్నారు. అన్యాక్రాంతమైన వందలాది ఎకరాల వక్ఫ్ బోర్డు భూములను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టిమన్నారు. వక్ఫ్ అంటే అల్లాహ్ కు చెందిన ఆస్థి,ముస్లిం సమాజపు రాజులు, జామిందారులు నవాబులు సంపన్నులు తమ విలువైన ఆస్తులలో కొంత భాగాన్ని ముస్లిం ప్రజల సంక్షేమం కొరకు వక్ఫ్ కొరకు దానం చేయడం జరిగిందన్నారు. వక్ఫ్ చేసిన భూములను అమ్మడానికి కొనడానికి వీలులేదు కేవలం వీటి నుండి వచ్చే బాడుగలు మరియు కౌలు మాత్రమే తీసుకొని ముస్లిం సమాజం యొక్క సంక్షేమం కొరకు ఉపయోగించుకోవాలని సూచించారు.వక్ఫ్ భూములను



ఎవరు అమ్మిన ఎవరు కొనిన ఇద్దరు నేరస్థులే వారికీ వక్ఫ్ పరిరక్షణ చట్టం ప్రకారం శిక్షర్హులు అవుతారని తెలిపారు.ఈ చట్టం అమలులో ఉన్న రాష్ట్ర వ్యాప్తంగా వందల కోట్ల రూపాయల విలువైన వేలాది ఎకరాల వక్ఫ్ భూములు కబ్జాకు గురయ్యాయి.వీటిని పరిరక్షించే బాధ్యతను గత ప్రభుత్వం గాలికివదిలేసిందని విమర్శించారు. స్థానిక నంద్యాల జిల్లాలో వందల కోట్ల రూపాయల విలువైన వేలాది ఎకరాల వక్ఫ్ భూములు కబ్జాకు గురైయిన నివేదికలను అధికారుల నుండి తెప్పించుకొని వాటిని పరిశీలించరు. జిల్లా ఎస్పీ అధిరాజా సింగ్, వక్ఫ్ బోర్డు అధికారులతో కలిసి స్వయంగా మంత్రి రైతు నగర్, చాబోలు, వెంకటేశ్వరపురం నంద్యాల పట్టణం ఇలా వివిధ ప్రదేశాలకు వెళ్లి అక్కడ కబ్జాకు గురైన వక్ఫ్ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడికక్కడే జిల్లా ఎస్పీ, ప్రభుత్వ మరియు వక్ఫ్ అధికారులు సమన్వయంతో పనిచేసి కబ్జా చేసిన వారు ఎంతటి ఉన్నత స్థానంలోనున్న ఎంత పలుకుబడి లోనున్న ఉపేక్షించకుండా వారి పై కఠిన చర్యలు తీసుకోని కబ్జాకు గురైన భూములను పరిరక్షించాలని ఆదేశించారు. మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఒక నూతన కార్యాచరణ రూపొందించి రాష్ట్ర నలుమూలల వ్యాప్తంగా ప్రతి జిల్లా నందు ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వక్ఫ్ ఆస్తులను భూములను పరిరక్షిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ఉన్నతధికారులు, వక్ఫ్ బోర్డు అధికారులు, మున్సిపల్ మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ నేతల తీరుపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఫైర్

## మేము కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే అప్పటి పోలీసులు ఏమయ్యేవారు?

**నంద్యాల అక్టోబర్ 10 జనస్వరం :** వైసిపి నాయకుల తీరుపై ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆగ్రహం వ్యక్తం వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లాలోని వైసీపీ నాయకులు జిల్లా వైసీపీ కార్యాలయంలో ఇటీవల నిర్వహించిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గురించి ఆళ్ళగడ్డ లో జరుగుతున్న కార్యకలాపాలపై నోటికి వచ్చినట్లు మాట్లాడడం జరిగిందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం సాయంత్రం తమ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఆళ్ళగడ్డ లో పోలీసు శాఖ అధికారులు వ్యవహరిస్తున్న తీరు ఏమి బాగాలేదని మాట్లాడడం జరిగిందన్నారు. గతంలో మీ ప్రభుత్వంలో మీకు నచ్చిన అధికారులను తెచ్చుకొని వాళ్ళను అడ్డం పెట్టుకొని మీ ఇష్టం వచ్చినట్టు అక్రమాలు సాగించిన విషయం మీకు గుర్తుకు రాలేదా అంటూ ప్రశ్నించారు. మీ ఎమ్మెల్సీ ఒక దళిత వ్యక్తిని చంపి డోర్ డెలివరీ చేసినప్పుడు ఇప్పుడు మాట్లాడిన నోళ్లు ఏమయ్యాయని ఎమ్మెల్యే సూటిగా ప్రశ్నించారు. వైజాగ్ లో కరోనా సమయంలో డాక్టర్ సుధాకర్ మాస్కులు ఇవ్వలేదని ప్రశ్నించినందుకు ఆయనను పిచ్చోడిగా ముద్రించి చావుకు కారణమైనప్పుడు ఈ వైసీపీ నాయకులు ఎందుకు ప్రశ్నించలేదని అడుగుతున్నాను అన్నారు. అలాగే ఒక బాలీవుడ్ హీరోయిన్ ను ఏ విధంగా వేదించారో తెలిసి కూడా పోలీసులు ఏమయ్యరని మీరు అడగలేదే.. అంటూ దుయ్య బట్టారు. మీరు చేసిన దారుణలకు ఈరోజు ముగ్గురు ఐపీఎస్ అధికారులు సస్పెండ్ అవుతున్నారని విమర్శించారు. నంద్యాల లోని కేంద్రంలోని శిల్పా వెంచర్ లో ఒక మైనర్ అమ్మాయిని మానభంగం చేసి చంపినప్పుడు పోలీసులు ఏమయ్యారని మీరు ఎందుకు అడగలేక పోయారన్నారు. రుద్రవరం మండలంలో టీడీపి కార్యకర్తల్ని వేలాడదీసి అ అప్పటి ఎస్సై లాఠీలతో చితకబాది అప్పటి ఎమ్మెల్యేకు వీడియో లు పంపినప్పుడు ఈ నోళ్లు ఏమయ్యాయన్నారు. ఎన్ని దారుణాలు చేసినా అప్పటి రుద్రవరం మండల ఎస్సై నిరంజన్ రెడ్డి మీద మేము ఏం కక్ష సాధింపు చర్యలు చేయలేదే ? అన్నారు. మీ ప్రభుత్వ హయాంలో మీకు వత్తాసు పలికిన ప్రతి పోలీసు కు నేడు హాయిగా ఉద్యోగాలు చేసుకుంటున్నారు కదా అన్నారు. మేము కూడా వారి లాగే కక్ష సాధింపు చర్యలకు దిగితే ఈ రోజు అప్పటి పోలీసులు ఎవరు ఉద్యోగాలు చేసుకునే పరిస్థితి ఉండదన్నారు. మహానంది మండలం సీతారామపురం కు మాజీ సీ.ఎం జగన్ వచ్చినప్పుడు తమ కార్యకర్తను కొట్టారని చెప్పి లక్ష రూపాయలు చెక్కును ఇప్పించారని అతను ఎవరో కాదని గతంలో మా ఇంట్లో జీతానికి పనిచేసే వ్యక్తి అని అన్నారు. ఆడపిల్లల అసభ్యకరమైన ఫోటోలు తీస్తుంటే కొట్టి తాము బయటికి గెంటేస్తే అలాంటివాళ్లు వైసీపీ పార్టీ కార్యకర్తలని చెప్పి లక్ష రూపాయలు చెక్కు ఇప్పించారని విమర్శించారు. నిజంగా జెండా మోసిన కార్యకర్తలకు మాత్రం మీరు ఏ రోజు న్యాయం చేయరన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కు దమ్ము ధైర్యం ఉంటే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని నేడు మీరు అంటున్నారని ప్రస్తుతం రాష్ట్రంలో ఏం జరుగుతున్నదో కూడా మీ కళ్ళకు కనిపించదా అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ప్రతి ఉద్యోగికి సకాలంలో జీతాలు.. ఇవ్వడం కనిపించలేదా... లేక 1 తారీఖు నే పింఛను పంపిణీ కనిపించలేదా? మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది ఎవరూ? అన్నారు. తమ ముఖ్యమంత్రి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి మండలానికి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేశారన్నారు .ఏదైనా మాట్లాడే ముందు వైసీపీ నేతలు చూసుకొని మాట్లాడటం అలవాటు చేసుకోవాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ హితవు పలికారు.

